ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	587.50 (305.8030)	1,99,544	1,96,976
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.30 (3.78)	10,098	8,633
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.5530 (40.5852)	1,66,154	1,96,778

చికెన్ ధరలు | లైవ్ : రూ.134 | డ్రెస్ : రూ.200 | స్కిన్‌లెస్ : రూ.225

గృహప్రవేశాలకు సిద్ధం

- 21న లాంఛనంగా గృహప్రవేశాలకు సన్నాహాలు
- నల్లగొండ నియోజకవర్గం తేలకంటిగూడెంలో 107 ఇళ్లు
- డేరాల్లో నివాసం ఉంటున్న 35 కుటుంబాలకు ఒకేచోట ఇళ్లు
- జిల్లాలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంచేసేందుకు చర్యలు


వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు

నల్లగొండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): పేదల సొంతింటి కల నెరవేరుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం బాలారిష్టాలు దాటి ఒక్కోఅడుగు ముందుకు వేస్తోంది. ఈనెల 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను లాంఛనంగా చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. మొదటి విడత ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక్క ఇంటి గృహప్రవేశమైనా చేపట్టేలా పనులు కొనసాగిస్తున్నారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని తేలకంటిగూడెంలో దశాబ్దాలుగా డేరా ఇళ్లల్లో నివసిస్తూ సంచారజీవితం గడిపే నిరుపేదల కుటుంబాలతో పాటు, గ్రామంలో ఇళ్లులేనివారికి కలిపి ఒకే చోట 107 ఇళ్లను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా మంజూరు చేయించారు.

● గుడిసెవాసులు మురిసేలా..



నల్లగొండ నియోజకవర్గం పరిధిలోని కనగల్ మండలం తేలకంటిగూడెంలో 107 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామంలో ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు గ్రామానికి 107 ఇళ్లను మంజూరు చేశారు. అందులో వడ్డెరకాలనీకి చెందిన డేరా ఇళ్లల్లో నివాసం ఉంటున్న 35 మందికి ఒకే చోట ఇంటిని నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వడంతో అక్కడ కాలనీ నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. గ్రామంలో మిగిలిన 72 ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు ప్రారంభించారు. ఈనెల 21వ ఈ గ్రామంలో కనీసం మూడు ఇళ్ల గృహప్రవేశాలు చేయించేలా అధికారులు ప్రయత్నిస్తున్నారు. మంత్రి వెంకట్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు మంజూరు చేయడం, నిర్మాణాలను పూర్తిచేసుకొని త్వరలోనే గృహప్రవేశాలు చేస్తామని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అంతేగాక నిర్మాణంలోనూ ఆటంకాల్లేకుండా అన్నివిధాలా మద్దతు ఇవ్వడంతో ఈ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకాలనీ దాదాపు సిద్ధమైంది. జిల్లాలో పదేళ్ల తర్వాత మళ్లీ ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు షురూ అవడంతో నిరుపేదలు సొంతింటి కల నెరవేర్చుకునే దిశగా అడుగులు పడుతున్నాయి.

ఇసుక కొరత, ఆర్థిక ఇక్కట్లతో నిర్మాణాల్లో జాప్యం

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత, ఇనుము, సిమెంట్ ధరలు పెరిగిపోవడం, ఇంటి నిర్మాణ మేస్త్రీల కొరత వంటి కారణాలతో జాప్యం జరుగుతోంది. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుకను స్థానికంగా అందుబాటులో ఉన్న వాగుల వద్ద ఏర్పాటు చేసిన రీచ్‌ల నుంచి, శాండ్‌బజార్ నుంచి ఉచితంగా కేటాయిస్తున్నా, వర్షాలు, వరదలతో వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో రీచ్‌లలో ఇసుక తవ్వకాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు ఇందిరమ్మ ఇళ్లకు సిమెంటు, ఇనుమును అందుబాటులో ఉండే ధరలకే ఇప్పించాలని సూచిస్తూ ధరల నిర్ణయ కమిటీలను ఏర్పాటు చేసినా అవి క్షేత్రస్థాయిలో పనితీరు కనబరచకపోవడంతో లబ్ధిదారులు వ్యాపారులు అడిగినంత ఇచ్చుకొని సామగ్రి కొనుగోలు చేయాల్సి వస్తోంది. వర్షాకాలం మొదలవడం, వ్యవసాయపనులు ఉధృతమవడంతో గృహనిర్మాణ మేస్త్రీలు, కూలీలు సైతం అందుబాటులో ఉండటం లేదు. దీంతో జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇచ్చినా నిర్మాణంలో జాప్యం కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 17,995 ఇళ్లు మంజూరైతే, 72 మాత్రమే శ్లాబులు పూర్తయి ప్లాస్టరింగ్ దశకు చేరాయి. వాటిలో ఈనెల 21న కనీసం ఐదిళ్లలో గృహప్రవేశాలు చేయించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందిరమ్మ పథకం కింద మిగతా 8వ పేజీలో...

మార్కెట్‌లో లెక్కల

మాయాజాలం



- ధరలు, తూకం సక్రమంగానే ఉన్నా లెక్కల్లో తేడాలు
- వాస్తవ బిల్లులపై సుమారు 20శాతం దోపిడీ
- నష్టపోతున్న వినియోగదారులు
- అప్రమత్తతతోనే నివారణ సాధ్యమంటున్న నిపుణులు

పట్టణానికి చెందిన ఓ ఉద్యోగి రైతు బజార్‌కు వెళ్లాడు. ఎప్పుడూ కొనుగోలు చేసే వ్యాపారి వద్దే కుటుంబానికి సరిపడా కూరగాయలు కొనుగోలుచేశాడు. కొనుగోళ్లు పూర్తయ్యాక ఆ వ్యాపారి కాలిక్యులేటర్‌లో లెక్కచేసి చెప్పిన రూ.345 చెల్లించి కవర్‌తో ఆ ఉద్యోగి బైక్ వద్దకు వచ్చాడు. ఎందుకో అతడికి ఎక్కువ చెల్లించినట్టు అనుమానం వచ్చింది. వెంటనే వ్యాపారి వద్దకు వెళ్లి కాగితంపై లెక్క వేయించాడు. రూ.43 తేడా వచ్చింది. ఆ ఉద్యోగి ఆగ్రహం వ్యక్తం చేయగా, పొరపాటైందని రూ.43 తిరిగి ఇచ్చేశాడు. ఇలా నిత్యం ఎంతోమంది వినియోగదారులు మోసానికి గురవుతున్నారు.

భువనగిరి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో మనకు చేప్పే ధర, తూకం సక్రమమే.. కానీ చివరికి వేసే లెక్కలు.. కూడికల్లో తేడాలుంటున్నాయి. కొసరి కొసరి కొనుగోలు చేశామని మనంలోలోన ఫీల్ అవుతుంటాం. మరికొందరు తమ టాలెంట్‌ను నలుగురికి చెప్పుకొని గర్వంగా ఫీల్ అవుతుంటారు. ఇదంతా నాణానికి ఒక వైపైతే మరోవైపు పలువురు వ్యాపారులు కొనుగోలుదారుల నుంచి అసలుకు మించి రాబడుతున్నారు. ఇదేమీ తెలియని వినియోగదారులు వ్యాపారులు చెప్పినంతగా చెల్లిస్తున్నారు. కొనుగోలు చేసిన ప్రతీ వస్తువు ధర తెలుసుకొని డబ్బు చెల్లించి లెక్కలను సరి చూసుకుంటేనే అధిక చెల్లింపులను నియంత్రించవచ్చని వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

మాల్స్, పెద్ద వాణిజ్య సంస్థల్లో కంప్యూటర్ బిల్లింగ్ ఉంటుంది. కానీ మెజార్టీ ప్రజలు నిత్యం సందర్శించే కిరాణం, ఇతర దుకాణాలు, పండ్లు, పువ్వులు మిగతా 6వ పేజీలో...

పోలీస్, న్యాయ శాఖల సమన్వయంతో..

మహిళలకు త్వరగా న్యాయం

● కలెక్టర్ ఇలాత్రిపాఠి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పోలీస్, న్యాయ శాఖల సమన్వయంతో మహిళలకు త్వరగా న్యాయం జరుగుతుందని కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టర్ సఖి కేంద్రాన్ని సందర్శించి సఖి సెంటర్‌లో అందిస్తున్న సేవలు, అందులో విజేతలుగా ఉన్న మహిళలని గుర్తించి వారికి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి అందుతున్న సేవలలో జాప్యం జరిగితే ఊరుకోబోమన్నారు. సఖికేంద్రంలోని మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కేవీ కృష్ణవేణి, గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ డైరెక్టర్ సుమలత, సఖి సిబ్బంది సునీత వరుణ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం మరవలేనిది

● మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు
● వల్లాలలో అమర వీరుల స్తూప పరిశీలన


వల్లాలలో స్తూపాన్ని పరిశీలిస్తున్న హనుమంతరావు, తదితరులు

శాలిగౌరారం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నిజాం కాలంలో దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమర వీరుల త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో హనుమంతరావు నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపాన్ని శనివారం ఆయన పరిశీలించారు. 1948లో వల్లాల గ్రామంలో 10 మంది విద్యార్థులు జాతీయ జెండావిష్కరిం చిన సమయంలో రజాకార్లు వారిని కాల్చి చంపారు. చరిత్ర పుటల్లో తెలుసుకున్న హనుమంతరావు విద్యార్థులు అమరులైన ప్రాంతంలోనే స్తూపాన్ని ఏర్పాటు చే యాలని లక్ష్యంతో స్తూప నిర్మాణాన్ని సొంత ఖర్చులతో అమరవీరులకు స్మారకంగా ఏర్పాటు చేశారు. స్తూప నిర్మాణం పూర్తవ్వడంతో శనివారం స్థూపా నిర్మాణాన్ని పరిశీలించారు. అమరవీరుల త్యాగాన్ని నేటి యువతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, నాడు విద్యార్థులు చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ యాది చేసుకుని వారికి నివాళులర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈనెల 23వ తేదీ లోపు లోపే స్థూప ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. స్థూపావిష్కరణకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు రఘు వీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ మాజీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ పీసీసీ జనరల్ సెక్రెటరీలు రమేష్ బాబు, శ్రీకాంత్, శాలిగౌరారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, నకిరేకల్ మునిసిపల్ ఛైర్‌పర్సన్ రజితా శ్రీనివాస్, వైస్ ఛైర్‌పర్సణ్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య తదితరుల పాల్గొన్నారు.

విద్య, వైద్యం, దినసరి అవసరాలు తీర్చుకునేందుకు రైల్వేగేటు దాటి వెళ్లాల్సిందే. రైలుబండి కూతపెడితే గేటుపడుతుంది. దీంతో నిమిషాల కొద్ది ప్రయాణంలో అంతరాయం తప్పేది కాదు. అత్యవసర పరిస్థితుల్లో రైలుగేటు దాటేందుకు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. మిర్యాలగూడ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఆ ఐదు గ్రామాల ప్రజలు రైల్వేలైన్ ఏర్పాటైనప్పటి నుంచి అండర్‌పాసింగ్ కోసం పోరాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల కటాక్షంకోసం నిరీక్షించారు. కొన్నేళ్ల నిరీక్షణకు తెరపడింది.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ అర్బన్)

ఫలించిన నిరీక్షణ

● అండర్‌పాసింగ్‌తో తొలగిన రాకపోకల కష్టాలు ● ఐదు గ్రామాలకు మార్గం సుగమం


చిల్లాపురం వద్ద రైల్వేలైన్ దిగువన ఏర్పాటు చేసిన అండర్‌పాసింగ్ వే

మిర్యాలగూడ పట్టణానికి అత్యంత చేరువలో ఉన్న చిల్లాపురం రోడ్డు వద్ద రైల్వేలైన్ నిర్మించి గేటు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్-నడికుడి రైల్వే మార్గంలో గతంలో గంటల వ్యవధితో రైళ్ల రాకపోకలు సాగడంతో సమీప గ్రామాల ప్రజలకు రాకపోకల విషయంలో అంతగా ఇబ్బందులు తలెత్తలేదు. కొన్నేళ్లుగా ఈమార్గం గుండా అనే రైళ్లు ప్రయాణిస్తున్న నేపథ్యంలో రోజుకు సగటున 20 దఫాలు రైలు గేటు పడి మిర్యాలగూడ-అడవిదేవులపల్లి మార్గంలో చిల్లాపురం రైల్వే ట్రాక్ వద్ద ప్రజలు వేచి చూడాల్సి వచ్చేది. అయితే రైల్వేలైన్ సమీప గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, స్వీకరించిన డిమాండ్లను నివేదిక రూపంలో సెంట్రల్ రైల్వేబోర్డుకు అందజేశారు. దీంతో చిల్లాపురం గ్రామసమీపంలోని రైల్వేగేటు వద్ద అండర్‌పాసింగ్ ఏర్పాటుకు అనుమతులు లభించాయి. సెంట్రల్ రైల్వే బోర్డు నుంచి సుమారు రూ.3కోట్లు మంజూరుకావడంతో ఇటీవల అండర్‌పాసింగ్‌ను ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకల్లో ఇక్కట్లు తొలగిపోయాయి.

ఐదు గ్రామాలకు మార్గం సుగమం

మండలంలోని ఐలాపురం, గోపసముద్రంతండా, పెద్దదేవులపల్లి, చిల్లాపురం, ఆజ్మీరాతండా వాసులు నిత్యం మిర్యాలగూడ పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రాంతంలోని పాడిరైతులు, చిరువ్యాపారులు ఆకుకూరలు, పాలను పట్టణానికి తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. తమ వస్తువిక్రయాలు సకాలంలో పూర్తిచేసుకునేందుకు రైళ్ల రాకపోకలను గుర్తించి రైల్వేగేటు పడకముందే బయటపడాలన్న ఆతృతతో ప్రయాణం చేయాల్సి వచ్చేది. కాసింత ఆలస్యమయితే నిమిషాల కొద్ది రైల్వే గేటువద్ద వేచి ఉండడమే గాక, ట్రాఫిక్ సమస్యను అధిగమించాల్సి వచ్చేది. అనారోగ్యంతో బాధపడుతున్న రోగిని సకాలంలో ఆస్పత్రికి చేర్చాలిన పరిస్థితి ఏర్పడిన సందర్భాల్లో నిమిషాల కొద్ది రైలుగేటు వద్ద వేచి ఉండాల్సి వచ్చేది. దీంతో రోగికి సకాలంలో వైద్యసేవలందక మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయి. మూగజీవాలు రైలు ప్రమాదాలకు గురై మృత్యువాత పడడంతో బాధిత పాడిరైతులకు నష్టం వాటిల్లింది. ఈ తరహా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవడం కొన్నేళ్లుగా ఆయా గ్రామాల ప్రజల అలవాటైపోయింది. తాజాగా రైల్వేశాఖ అండర్‌పాసింగ్‌లు ఏర్పాటు చేయడంతో గతంలో ఎదుర్కొన్న ఇబ్బందుల నుంచి ఊరట దక్కిందంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వరదనీరు నిలువకుండా చర్యలు

వర్షాలు కురిసిన సందర్భాల్లో అండర్‌పాసింగ్‌లో వరదనీరు నిలిచి ప్రయాణంలో అవాంతరాలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మించిన రెండు అండర్ పాసింగ్‌లలోకి చేరే వరదనీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు వీలుగా ప్రత్యేక పైపులైన్లు ఏర్పాటు చేశారు. ఈ పైపుల నుంచి బయటకు వచ్చే నీరు సమీపంలోని ఇంకుడు గుంతల్లోకి చేరి భూమిలోకి ఇంకిపోయే విధంగా జాగ్రత్తపడ్డారు. ద్విచక్రవాహనాలతో పాటు రైతులు పంటసాగుకు ఉపయోగించే ట్రాక్టర్లు సైతం వెళ్లేందుకు వీలుగా నిర్మించిన విశాలమైన అండర్‌పాసింగ్‌లనుంచి రాకపోకలు సజావుగా సాగిపోవడంతోపాటు సమయానుకూలంగా ప్రయాణం సాగుతోందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కట్లు తొలగిపోయాయి



కళాశాలకు బయలుదేరి కొంత ఆలస్యమైనా రైల్వేగేటు పడితే పావుగంట వరకు నిలబడాల్సి వచ్చేది. అత్యవసర పరిస్థితుల్లోనూ ఈ ఇబ్బందులు తప్పేవికావు. మా ఊరికి దగ్గరలో ఉన్న రైల్వేస్టేషన్‌నుంచి రైలుప్రయాణం కోసం బయలు దేరిన సందర్భాల్లో ఆలసమై రైలు బండి ఎక్కకుండా వెళ్లిపోయిన సందర్భాలూ ఉన్నాయి. ఇన్నాళ్లకు మా ఇబ్బందులను గుర్తించి అండర్‌పాస్‌లు ఏర్పాటు చేశారు.

డి.నవీన్, ఆజ్మీరాతండా

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

● భక్తి శ్రద్ధలతో స్వామి వారి కల్యాణం ● ఉత్సాహంగా ఉట్లు కొట్టిన యువకులు


నల్లగొండలోని గాంధీనగర్‌లో ఉట్లుకొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లింగయ్య యాదవ్

నల్లగొండ కల్చరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలోని పలు దేవాలయాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, పూజలు చేశారు. ఆర్టీసీ కాలనీలోని శ్రీకృష్ణ దేవాలయంలో రుక్మిణి సమ్మేత శ్రీ కృష్ణుడికి అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లను అలంకరించి ప్రత్యేక వేదికపైన ఆశీనులను చేసి కల్యాణ తంతు నిర్వహించారు. షేర్ బంగ్లాలోని సంతోషిమాత ఆలయ ఆవరణంలో కృష్ణుడిని భక్తిశ్రద్ధలతో పూజించి, అనంతరం ఉట్ల పండుగను నిర్వహించారు. యువకులు ఉట్లు కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్ల పండుగలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా గాంధీనగర్‌లోని యాదవ సంఘం భవన్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కాంగ్రెస్‌నేత అల్లి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. శ్రీకృష్ణుని చిత్రపటానికి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. తులసీనగర్‌లోని భక్తాంజనేయస్వామి ఆలయ ఆవరణలో కూడా ఉట్లు కొట్టే కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది. కార్యక్రమంలో కారంపూడి మోహన్ శర్మ, ఈవో కుశలయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కూలి రేట్లు పెంచాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ


మహిళా కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సరోజ

దేవరకొండ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మహిళా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం (మహిళా కూలీల) జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, జిల్లా ఉపాధ్యక్షుడు కంభాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ యాంత్రీకరణ పెరగడంతో ఉపాధిలేక భవన నిర్మాణ పనులకోసం కార్మికులు వలస వస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి పేర్లు నమోదు చేసుకొని పని కల్పించాలని డిమాండ్‌చేశారు. నిర్మాణ కార్మికుల అడ్డా ప్రదేశాల్లో మహిళలకు షెడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు కూలీ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాములు, రెడ్డిమల్ల లక్ష్మమ్మ, తంగిరాల సైదమ్మ, ముచ్చర్ల సునీత, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

నల్లగొండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి శనివారం ప్రకటించారు. మొత్తం 20మందితో కమిటీని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గమంతా జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అందించేందుకు కృషి చేయడమే కాకుండా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడాలన్నారు. పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేసి రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అధికారం చేపట్టే దిశగా పనిచేయాలన్నారు. నూతన కార్యవర్గంలో ఆరుగురు జిల్లా ఉపాధ్యక్షులను, ముగ్గురు ప్రధాన కార్యదర్శులను, ఆరుగురు కార్యదర్శులను, ఒక కోశాధికారితోపాటు కోకోశాధికారిని కూడా ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా మైల నర్సింహ, సెగ చంద్రశేఖర్‌రెడ్డి, బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, సజ్జల నాగిరెడ్డి, వనం నరేందర్‌రెడ్డి, పకీర్ మోహన్ రెడ్డిలను నియమించారు. జిల్లా ప్రధానకార్యదర్శిగా పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, మనసాల వెంకన్న, జిల్లా కార్యదర్శులుగా ఇస్లావత్ బాలాజీ నాయక్, ఎరమనగోని దీపిక, ఏరుకొండ నర్సింహ, తాటిపాముల శివకృష్ణ, ఇరిగిశెట్టి అనిత, పబ్బు వెంకటేశ్వర్లను కార్యదర్శులుగా ప్రకటించారు. కోశాధికారిగా కాసాల జనార్ధన్‌రెడ్డి, కోకోశాధికారిగా తుమ్మలపెల్లి హనుమంత రెడ్డి, కార్యాలయ కార్యదర్శిగా గోశెట్టి భద్రమ్మ, కార్యాలయ కో కార్యదర్శిగా మంగలపెల్లి కృష్ణమూర్తి, ఐటీ ఇన్‌చార్జిగా కంచుకొమ్ముల వేణును నియమించారు.

శ్రీకృష్ణుడి సేవలో..





శ్రీకృష్ణుడికి మందిరం



- పచ్చని పొలాల నడుమ ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిరం నిర్మాణం
- హిమాలయల్లో సాధువు సూచనతో మందిరం నిర్మించిన వెంకటేశ్వర్లు
- సంపాదనంతా కృష్ణ మందిరం నిర్వహణకే

ఉన్నత విద్యనభ్యసించి మంచి ఉద్యోగం చేసుకుంటూ కుటుంబం జీవితం ఆనందంగా ఉండాలని చాలా మంది కోరుకుంటారు. కానీ హిమాలయాల్లో ఓ సాధువు సూచనతో శ్రీకృష్ణుడికి మందిరాన్ని నిర్మించి ఆధ్యాత్మిక బాటలో పయనిస్తున్నాడు ఓ యువకుడు. ఐఐటీ చదివి ఉన్నత ఉద్యోగాన్ని వదిలి భక్తి సేవలో తరిస్తున్నాడు. తన జీవితం శ్రీకృష్ణుడి సేవకే అంకితమంటూ సొంత వ్యవసాయ పొలంలో శ్రీకృష్ణుడి మందిరాన్ని నిర్మించి స్వామివారి సేవలో తరిస్తున్నాడు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం తాళ్ళవెల్లంల గ్రామానికి చెందిన పామనగుళ్ళ వెంకటేశ్వర్లు.

- ఆంధ్రజ్యోతి, చిట్యాలరూరల్

గ్రామానికి చెందిన పామనగుళ్ళ యాదయ్య-జయమ్మ దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లు గేట్ ఏఐఆర్ ప్రవేశ పరీక్షలో 114వ ర్యాంకును సాధించి అసోం రాష్ట్రంలోని గౌహతిలో ఐఐటీలో మాస్టర్స్ పూర్తి చేశారు. తర్వాత ఐఐటీ హైదరాబాద్‌లో పీహెచ్‌డీని ప్రారంభించారు. అకడమిక్ గౌరవాలకంటే శ్రీకృష్ణుడి సేవలే ఉన్నతమైనవని ఆధ్యాత్మిక త వైపు పయనాన్ని ఆరంభించారు. ఉన్నతమైన ఉద్యోగం కోసం భారతదేశంలోని పలు కళాశాలలు, యూఏఈలో కూడా విద్యార్థులకు విద్యాబోధనలు చేస్తుంటారు. ఐఐటీ, జేఈఈ కోసం ఆర్గానిక్ కెమిస్ట్రీ ఫ్యాకల్టీగా మెంటరింగ్‌గా చేస్తున్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఉచితంగా విద్యాబోధన చేస్తుంటారు. చదువు మధ్యలో ఆపి తన జీవితాన్ని భక్తి మార్గంలో నడిపిస్తూ శ్రీకృష్ణుడి సేవలో నిమగ్నమయ్యాడు. ఆశ్రమాలు, ద్వారక, పూరి, ఉడిపి, మధుర, బృందావనం వంటి శ్రీకృష్ణుడికి చెందిన క్షేత్రాల్లో గడిపి సాధువుల వద్ద భక్తి సాంప్రదాయాలు నేర్చుకున్నారు. తన స్వగ్రామంలో రెండెకరాల్లో పచ్చని పొలాల మధ్య శ్రీకృష్ణుడికి మందిరాన్ని నిర్మించారు. ఆ మందిరాన్ని ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిరంగా పిలుస్తున్నారు. వివిధ జిల్లాలు, హైదరాబాద్‌కు చెందిన భక్తులు మందిరాన్ని సందర్శించుకుంటారు.

సేవా కార్యక్రమాలు

తాను నిర్మించిన ఆర్గానిక్ శ్రీకృష్ణ మందిరంలో వెంకటేశ్వర్లు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. పండుగలు నిర్వహిస్తారు. కల్యాణ మహోత్సవాలు చేపడతారు. ఆరు నెలలు శ్రీకృష్ణుడి మందిరంలో సేవా కార్యక్రమాలు.. మరో ఆరు నెలలు హైదరాబాద్‌లోని కళాశాలల్లో విద్యాబోధనలు చేస్తుంటారు. తన సంపాదనంతా శ్రీకృష్ణుడి మందిరానికే ఖర్చు చేస్తుంటారు.

సాధువు సూచన మేరకు మందిరం నిర్మాణం

2015లో పామనగుళ్ళ వెంకటేశ్వర్లు ఒక హిమాలయ సాధువును కలిశారు. ఆయన సూచన మేరకు మందిరాన్ని నిర్మించాలనే ఆలోచన తట్టింది. తన వద్ద డబ్బులు లేకపోవడంతో బ్యాంకులో రూ.2లక్షలు వ్యక్తిగత రుణం తీసుకుని మందిరం నిర్మాణాన్ని మొదలు పెట్టారు. తాను దుబాయ్‌లో ఉద్యోగం చేస్తూ సంపాదించిన డబ్బుతో పాటు స్నేహితుల సహకారం, ఆర్థిక సహాయంతో 2024లో శ్రీకృష్ణ మందిరాన్ని నిర్మాణాన్ని పూర్తి చేశారు. తన స్నేహితుడు కళ్యాణ్‌చౌదరికి మందిరం నిర్మాణం గురించి చెప్పగా ఆయన తన భార్య నగలను తాకట్టు పెట్టి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. కళ్యాణ్‌చౌదరి ఉన్నత ఉద్యోగంలో స్థిరపడి మరో మారు రూ.10లక్షలు అందజేశారు. మందిర నిర్మాణానికి పాఠశాలలు, కళాశాల స్నేహితులు ఎం. రాజేంద్ర (ఐఐటీ), అమర్‌నాథ్, ధార కృష్ణ..సాయికృష్ణ, అలుగోజు కృష్ణ, వి. శంకర్‌గౌడ్, ప్రదీప్‌రెడ్డి, రఘుబాబు, ఫణీశ్వర్, చంద్రశేఖర్, హరీష్, నిషారెడ్డి, ఎం. శ్వేతరెడ్డి ఆర్థిక సాయం చేశారు.

జీవితం శ్రీకృష్ణుడి సేవకే అంకితం



మనకు జీవితాన్నిచ్చింది శ్రీకృష్ణుడే. ఆయనకు మనం ఏమి ఇవ్వగలం. నిద్రలేచినప్పటి నుంచి మళ్లీ నిద్రించడం వరకు శ్రీకృష్ణుడి సేవలో తరలించడం తప్ప ఇంకేమీ ఉండదు. నేను చేసే పనులన్నీ ఆయన ఆదేశించినదే. ప్రతి ఒక్కరూ శ్రీకృష్ణుడు చూపిన మార్గంలో ప్రయణించాలి. ఆయనను స్మరిస్తూ సేవలందించడమే కాకుండా ఇతరులకు కూడా సేవలందించాలి.

- పామనగుళ్ళ వెంకటేశ్వర్లు, తాళ్ళవెల్లంల గ్రామం.



ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



రామకృష్ణ(ఫైల్)

రాజాపేట, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో జరిగింది. గ్రామస్థులు, ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... రాజాపేట మండల కేంద్రానికి చెందిన పెంట రామకృష్ణ(42) పవరులూం కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో కొంతకాలం క్రితం భార్యభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తడంతో భార్య లావణ్య తన పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుంచి రామకృష్ణ ఒంటరిగానే ఉంటున్నాడు. హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పనిచేస్తూ మూడు రోజుల క్రితం రాజాపేటకు వచ్చాడని గ్రామస్థులు తెలిపారు. రామకృష్ణ ఉంటున్న ఇంట్లో నుంచి శనివారం సాయంత్రం దుర్వాసన వస్తుండడంతో చుట్టు పక్కల వారు గమనించి గురువారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తలుపులు తెరిచి చూడగా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. రామకృష్ణకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



శంకర్ మృతదేహం

చింతపల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని గాయపడిన విద్యార్థి చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని బోత్యతండా గ్రామపంచాయతీలోని కొక్కిరాల గౌరారం గ్రామానికి చెందిన రమావత్ శంకర్(23) డిగ్రీ చదువుతున్నాడు. పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై సాగర్-హైదరాబాద్ రహదారిపై వస్తుండగా పెట్రోల్ కోసం వెంకటాంపేట స్టేజీ వద్ద ఉన్న బంకులోకి వెళ్తున్న క్రమంలో మల్లేపల్లి నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అతివేగంగా బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో శంకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ శంకర్ శనివారం మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శంకర్ తండ్రి రమావత్ తార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేటినుంచి స్వర్ణరథ ప్రారంభోత్సవ పూజలు

- ముస్తాబైన వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం



స్వర్ణరథం

దేవరకొండ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని వాసవీ ఆలయ ప్రాంగణ కల్యాణ మండపంలో స్వర్ణరథం ప్రారంభోత్సవ పూజలు ఈనెల 17, 18వ తేదీల్లో నిర్వహించనున్నారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఫర్ హోం రవిగుప్తా హాజరవుతారని ఆలయ స్వర్ణరథ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పానగంటి మల్లయ్య, కార్యదర్శి వనపర్తి మురళి తెలిపారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి మహాగణపతిపూజ, పుణ్యాహవాచనం, గోమాత పూజ, ధ్వజారోహణం, అఖండ దీపారాధనం, అగ్నిప్రతిష్ఠ, హోమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయాలి

నల్లగొండ రూరల్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ పిలుపు మేరకు నల్లగొండ కలెక్టరేట్ ఈ నెల 18న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు నాగమణి పిలుపు నిచ్చారు. నల్లగొండ జిల్లాకేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌తో పాటు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని అన్నారు.

విద్యార్థి అనుమానాస్పద మృతి

- గొంతుపై పదునైన గాయం ● పలు కోణాల్లో విచారిస్తున్న పోలీసులు



శ్రీనివాస్ ఈశ్వర్ (ఫైల్)

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): డిగ్రీ చదువుతున్న విద్యార్థి అనుమానాస్పదంగా మృతిచెందాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు, వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన మాదగోని సత్యనారాయణ, నాగమణి దంపతుల కుమారుడు శ్రీనివాస్ ఈశ్వర్(19) పట్టణంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ముత్తిరెడ్డికుంటలోని తన అమ్మమ్మ ఇంటికి వెళ్లి సాయంత్రం ఇందిరమ్మకాలనీలోని తల్లిదండ్రుల వద్దకు బైక్‌పై బయలు దేరాడు. మార్గమధ్యలో శ్రీనివాస్ ఈశ్వర్ అనుమానాస్పదంగా మృతిచెంది రోడ్డుపై పడి ఉన్నాడు. కాలనీ శివారులో యువకుడు మృతిచెందాడన్న సమాచారం తెలుసుకున్న స్థానికులు ఘటన స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి సత్యనారాయణ కుమారుడిగా గుర్తించి సమాచారమిచ్చారు. తల్లిదండ్రులు అక్కడకు చేరుకొని తన కుమారుడి మృతదేహాన్ని చూసి బోరుమని విలపించారు. అయితే సంఘటన జరిగిన ప్రదేశంలో శ్రీనివాస్ ఈశ్వర్ నడుపుతున్న బైక్ సమీప పొలాల్లో సుమారు 50 అడుగుల దూరంలో పడి ఉంది. గొంతుపై పదునైన కత్తితో కోసిన గాయంతో తన కుమారుడు మృతిఉండడాన్ని పరిశీలించిన తల్లిదండ్రులు గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురైనట్లుగా అనమానిస్తున్నారు. శ్రీనివాస ఈశ్వర్ మృతి వెనుక ప్రేమ వ్యవహారం, ఇతర కారణలతో హత్య చేసి ఉండవచ్చని తల్లిదండ్రులు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలాన్ని డీఎస్పీ రంగరాజు, సీఐలు మోతీరాం, సోమనర్సయ్య, టీఎన్‌డీ ప్రసాద్ పరిశీలించారు. మృతికి దారితీసిన కారణాలపై పలు కోణాలు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోతీరామ్ తెలిపారు.

పేర్లు మార్చి.. డబ్బులు దోచి

- సీఎంఆర్ఎఫ్‌లో అక్రమాలు
- ఆరుగురి అరెస్టు, రూ.9.30లక్షల నగదు స్వాధీనం
- వాడని ఎనిమిది చెక్కులు స్వాధీనం



కేసు వివరాలు వెల్లడిస్తున్న సూర్యాపేట ఎస్పీ నర్సింహ

సూర్యాపేట క్రైం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి)లో అక్రమాలకు పాల్పడిన ఆరుగురిని సూర్యాపేట జిల్లా కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.9.30లక్షల నగదు, వాడని 8 చెక్కులను స్వాధీనం చేసుకున్నారు. శనివారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కొత్తపల్లి నర్సింహ కేసు వివరాలు వెల్లడించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ క్యాంపు కార్యాలయంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న చింతలపాలెం మండలం దొండపాడు గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి చెడపంగు నరేష్, మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ వద్ద పీఏగా పనిచేసే మేళ్లచెర్వు మండలం వేపలమాదారం గ్రా మానికి చెందిన మర్ల వీరబాబు, మోతె మండలం సర్వారం గ్రామానికి చెందిన ఉప్పల మధు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసే విషయాలను పర్యవేక్షించేవారు. 2023 నవంబరులో శాసనసభ ఎన్నికల కోడ్ వస్తుందని భావించి నరేష్, వీరబాబు, మధు, వారి వెంట తిరిగే మునగాల మండల నారాయణగూడెం గ్రామానికి చెందిన సూరగాని రాంబాబుతో కలిసి వివిధ పేర్లతో అప్పటికే మంజూరైన 44 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వకుండా పక్కన పెట్టారు. ఆ చెక్కులను రీవ్యాలిడేషన్ చేయించుకుని అదే పేర్లతో ఉన్న వేరే వ్యక్తుల పేర వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నారు.

పేర్లు మార్చారిలా...

హైదరాబాద్‌లో ఓ ప్రభుత్వ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వరంగల్ జిల్లా రంగశాయిపేటకు చెందిన (ప్రస్తుతం హైదరాబాద్‌లోని బతుకమ్మకుంట ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు) గుంటుక సందీప్‌ను వీరంతా కలిశారు. అతడి ద్వారా చెక్కులను రీవ్యాలిడేషన్ చేయించి అదే పేర్లతో ఉన్న ఇతరులను చూసుకుని వారిబ్యాంకు ఖాతాల్లో చెక్కులు జమ చేయించి డబ్బులను అసలు లబ్ధిదారులకు ఇవ్వకుండా బ్యాంకు నుంచి నరేష్ మిత్రుడైన మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి రంగిశెట్టి వెంకటరావు ద్వారా డబ్బు డ్రా చేయించారు.

వాటలు పంచుకొని

వచ్చిన డబ్బులను అందరూ కలిసి వాటాలు పంచుకున్నారు. మొత్తం 44 చెక్కులకు సంబంధించి రూ.15,83,500 విలువ కాగా, అందులో ఎనిమిది చెక్కులు వివిధ కారణాలతో విత్‌డ్రా కాలేదు. 36 చెక్కులకు సంబంధించి మొత్తం రూ.13.63లక్షలు డ్రా చేసి నకిలీ లబ్ధిదారులకు కమీషన్ రూపంలో రూ.1.18లక్షలు ఇచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. వారిపై కేసు నమోదు చేసి నిందితుల నుంచి మిగిలిన డబ్బులో చెడపంగు నరేష్ నుంచి రూ.1.40లక్షలు, మర్ల వీరబాబు నుంచి రూ.90వేలు, ఉప్పల మధు నుంచి రూ.2.50లక్షలు, రాంబాబు నుంచి రూ.2.50లక్షలు, గుంటుక సందీప్ నుంచి రూ.2లక్షల నగదుతో పాటు ఆరు వాడని చెక్కులు స్వాధీనం చేసుకున్నారు. ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కోదాడలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ క్యాంపు కార్యాలయంలో పనిచేసిన ప్రైవేట్ వ్యక్తులు లబ్ధిదారుల పేర్లు మార్చి మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌కు తెలియకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. సమావేశంలో కోదాడ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి, కోదాడ పట్టణ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు కె.శివశంకర్, శివకుమార్, కోదాడ పట్టణ, సీసీఎస్ ఎస్ఐలు హనుమానాయక్, హరిక్రిష్ణ సిబ్బంది కర్ణాకర్, శ్రీనివాస్, సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, ఎల్లారెడ్డి, ప్రభాకర్, శివక్రిష్ణ, శ్రీనివాస్, సతీష్, రాంబాబు పాల్గొన్నారు.

లెక్కల మాయాజాలం

(5వ పేజీ తరువాయి)

కొనుగోలు, రైతు బజార్‌లో కూరగాయలు తదితర ఆహార పదార్థాల కొనుగోలులో విక్రయదారులు చెప్పిందే లెక్కగా ఉంటుంది. పలు వస్తువులను కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు బేరమాడుతుండటం సర్వసాధారణం, అందుకు తగ్గట్టుగానే వ్యాపారులు ధరలను తగ్గిస్తునే బిల్లు తీసుకునే సమయంలో మాయాజాలం చేస్తున్నట్టు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ తరహా మ్యాజిక్కులు అధికంగా కిరాణం, రైతుబజార్‌లో ఉంటున్నట్టు తెలుస్తోంది. ఓ సామాన్యుడు కిరాణం దుకాణంలో తన బడ్జెట్‌కు అనుగుణంగా పలు వస్తువులు కొనుగోలు చేస్తాడు. ఈ మేరకు కొన్ని దుకాణాల్లో మనకు అర్థంకాని రీతిలో తెల్ల పేపర్‌పై వస్తువులు, ధరలు వేసి బిల్లును చూపించగానే డబ్బు చెల్లిస్తుండటం పరిపాటి. మరికొన్ని దుకాణాల్లో బిల్లు వేయకుండానే కాలిక్యులేటర్‌లో కూడికలు వేసి చెప్పగానే మారు మాట్లాడకుండా బిల్లు చెల్లించి సామగ్రి తీసుకుని వస్తుంటాం. రైతుబజార్, కూరగాయల విక్రయాల దుకాణాలు, సంతల్లో కూడా కాలిక్యులేటర్ లెక్కలే ఫైనల్. కొనుగోలు చేసిన కూరగాయలు ధరలన్నింటినీ కాలిక్యులేటర్‌లో కూడి చెప్పగానే పైసలు ఇచ్చి వేస్తుంటారు. ఇదంతా విక్రయదారులపై కొనుగోలుదారులకున్న విశ్వాసమే. కానీ, ఈ విశ్వాసాన్ని పలువురు వ్యాపారులు అదనుగా తీసుకొని తప్పుడు లెక్కలు వేస్తూ పరోక్ష దోపిడీకి పాల్పడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. కొనుగోలు చేసిన కూరగాయలను తూకాన్ని పేర్కొంటూ కాలిక్యులేటర్‌లో మాత్రం అధిక తూకం, అధిక ధరలతో లెక్కలు వేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. లెక్కల తేడాలు గుర్తించేవారు అత్యల్పంగా ఉండటం, ఆ తరహా వారు నిలదీస్తే హడావుడిలో పొరపాటయిందంటూ లెక్కలను సరిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ తరహా దోపిడి కొనుగోలు చేసిన కూరగాయలు ధరలో 10నుంచి 20శాతం వరకు ఉంటున్నదని ఒక అంచనా. అనగా వాస్తవ ధరలు, వాస్తవ తూకం ఆధారంగా రూ.200 విలువైన పలు రకాల కూరగాయలు కొనుగోలు చేస్తే సుమారు రూ.20 వరకు అధికంగా చూపుతున్నట్టు తెలుస్తున్నది. ఇదే తరహా అక్రమ తంతు పలు కిరాణం, ఇతర దుకాణాల్లో సాగుతోంది. అలాగే ఫుటపాత్ వ్యాపారుల్లో, ఒకే దుకాణంలో పలు వస్తువులు కొనుగోలు చేసిన సందర్భాల్లో అక్రమ బిల్లింగ్ నిత్య కృత్యంగా ఉంటోంది.

కిలో ధరనే

నిత్యావసర వస్తువులు, కూరగాయలు తదితర ఆహార పదార్థాల ధరలు కిలో ప్రామాణికంగా పరిగణిస్తారు. ఎంత మొత్తంలో కొనుగోలు చేసినా సుమారుగా కిలో ధర ఆధారంగానే బిల్లు చేస్తుంటారు. కాస్త ఎక్కువ పరిమాణంలో కొనుగోలు చేస్తే ధరలను కొద్దిగా తగ్గిస్తుంటారు. కానీ కిలోలోపు అర, పావుకిలో, అంతకు తక్కువగా గ్రాముల్లో కొనుగోలు చేస్తే వ్యాపారులు ధరలను పెంచేస్తున్నారు. ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయలేని వినియోగదారులపై వ్యాపారులు అధిక ధరలతో ఆర్థిక భారం మోపుతున్నారు. కిలోలోపు కొనుగోలు చేస్తున్న వినియోగదారులే అధికంగా ఉంటుండటంతో వ్యాపారులకు లాభసాటిగా మారుతుండగా కొనుగోలుదారులు అధిక ధరలతో మోసపోతున్నారు.

అప్రమత్తతతోనే నివారణ సాధ్యం

అప్రమత్తతతోనే అధిక చెల్లింపుల ముప్పును తప్పించుకోవచ్చని పలువురు పేర్కొంటున్నారు. రైతుబజార్ సహా ఏ దుకాణం, ఎక్కడైనా కొనుగోలు చేసిన ప్రతీ వస్తువు ధరను నిక్కచ్చిగా అడిగి తెలుసుకోవాలి. తూకాన్ని జాగ్రత్తగా గమనించాలి. వ్యాపారి చేప్పిన బిల్లుపై అనుమానం ఉంటే మొహమాటం లేకుండా ధర, తూకం, బిల్లు బేరీజు వేసుకోవాలి. అది సాధ్యం కానీ పరిస్థితుల్లో ప్రతి కొనుగోలు, ధర ఆధారంగా పేపర్‌పై లెక్క చేయించాలి. ఇలా అడగటం మన హక్కు అని వినియోగదారులు గుర్తుంచుకోవాలి. లేనిపక్షంలో నిలువు దోపిడీకి సిద్ధంగా ఉండాలి. అలాగే కిరాణం తదితర బిల్లులను కనీసం ఇంటి వద్ద అయినా పరిశీలించి అనుమానం వస్తే వెనక్కి వెళ్లి వ్యాపారిని ప్రశ్నించాలి. అలాగే పలు కారణాలతో కిరణం తదితర దుకాణాల్లో నెల ఖాతాలు పెడుతుండటం సర్వసాధారణం, అయితే ఈ లెక్కల్లో కూడా తేడాలు వస్తున్నాయని పలువురు వాపోతుంటారు. కానీ ప్రశ్నిస్తే వ్యాపారులు ఖాతా బంద్ చేస్తారేమోననే భయంతో వెనకాడుతున్న సందర్భాలు ఉంటున్నాయి. పరిష్కార మార్గంగా ఖాతా పెట్టే వినియోగదారులు తప్పనిసరిగా సొంత ఖాతా పుస్తకాన్ని నిర్వహించుకోవాలి. కొనుగోలు చేసిన ప్రతీ వస్తువు, ధరను వారి వద్ద ఉండే ఖాతా పుస్తకంలో వ్యాపారితో నమోదు చేయించుకోవడం మంచిది. ఈ విషయంలో డబ్బులు ఊరికే రావు అంటూ ఓ ప్రముఖ జ్యూవెలరీ సంస్థ ప్రకటనను గుర్తుంచుకుంటే మంచిదేమో.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

కేతేపల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో పారిశుధ్య పనులు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు అన్నారు. ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రం కేతేపల్లిలో ఆ పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వర్షాలకు వీధుల్లో చేరిన మురుగు నీటి గుంతలను పరిశీలించారు. అనంతరం చినవెంకులు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనుల నిర్వమణ సక్రమంగా లేకపోవడంతో దోమల ఉధృతి పెరిగి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయన్నారు. వీధులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి పాముల బెడద తీవ్రమవుతుందన్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్య పనులను మెరుగు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్య, నాయకులు ఎల్.రాజు, వి. సైదయ్య, సీహెచ్.లింగయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నగల దుకాణంలో చోరీ ఘటనలో ఇద్దరి అరెస్టు

- రూ.60లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం ● మిగిలిన నేరస్థుల కోసం కొనసాగుతున్న గాలింపు ● వివరాలు వెల్లడించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ



స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు చూపిస్తున్న సూర్యాపేట ఎస్పీ నర్సింహ

సూర్యాపేటక్రైం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్‌లో గల శ్రీసాయి సంతోషి నగల దుకాణంలో చోరీ కేసులో పురోగతి కనిపిస్తోంది. చోరీకి పాల్పడిన వారిలో ఇద్దరిని సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ. 60లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.92వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కొత్తపల్లి నర్సింహ వివరాలు వెల్లడించారు. సూర్యాపేటలోని ఎంజీ రోడ్‌లో గల శ్రీసాయి సంతోషి నగల దుకాణంలో జూలై 20వ తేదీ అర్ధరాత్రి చోరీ జరిగింది. దొంగలు సుమారు రెండున్నర కిలోల బంగారు ఆభరణాలతో పాటు కొంత నగదు అపహరించారు. దుకాణ యజమాని కిశోర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. సాంకేతిక పరి జ్ఞానంతో కేసు దర్యాప్తు చేస్తున్న సమయంలో చోరీకి పాల్పడిన వారిని పోలీసులు గుర్తించారు. చోరీ ఘటనకు సంబంధమున్న వ్యక్తులతో కొన్ని నెలల పాటు కలిసి జీవించిన, చోరీ ఘటన గురించి ముందే తెలిసిన ఖమ్మం పట్టణానికి చెందిన యశోదను జూలై 27న సూర్యాపేట కొత్త బస్టాండ్‌వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండ డంతో అదుపులోకి తీసుకుని విచారించారు. చోరీచేసిన వ్యక్తుల గురించి సమాచారం ఇచ్చింది. చోరీచేసి వెళ్లే సమయంలో దొంగలు ఆమెకు 14తులాల బంగారు ఆభరణాలు ఇచ్చారు. వాటిని విక్రయించేందుకు వెళ్తూ పోలీసులకు పట్టుబడింది. ఆమె వద్ద నుంచి 14 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

మహిళ ఇచ్చిన సమాచారంతో

సదరు మహిళ ఇచ్చిన సమాచారంతో కేసు విచారణను మరింత ముమ్మరం చేయగా, చోరీ కేసులో ఏడుగురు ఉన్నట్లు గుర్తించారు. వారిలో నేపాల్‌కు చెందిన ప్రధాన నిందితుడు ప్రకాష్ అనిల్‌కుమార్, నేపాల్‌కు చెందిన అమర్‌భట్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తులు ఉన్నట్లు నిర్ధారించారు. ఉన్నతాధికారుల అనుమతితో ప్రత్యేక పోలీస్ బృందాలు బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, నేపాల్ సరిహ ద్దుల్లో గాలించాయి. సాంకేతిక ఆధారాలను సద్వినియోగం చేసుకుని పశ్చిమ బెంగాల్ రాష్ట్రం దక్షిణ్ దినాజ్‌పూర్ జిల్లా బైహోర్ గ్రామం తపన్ పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన మాలిక్ మొల్లను ఈనెల 11న అతడి స్వగ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. అక్కడి పోలీసుల సాయంతో సాక్షుల సమక్షంలో రూ.60లక్షల విలువైన 554గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.87వేల నగదు స్వాధీనం చేసుకు న్నారు.

ప్రత్యేక బృందాలతో గాలింపు

అదే విధంగా పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని బలార్‌ఘట్‌లోని జిల్లా కోర్టులో న్యాయమూర్తి వద్ద నేరస్తుడు మాలిక్‌మొల్లను ప్రవేశపెట్టి ఏడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి తీసుకుని నిందితుల రాష్ట్రాల బదిలీ(ట్రాన్సిట్) నిబంధనల ప్రకారం సూర్యాపేటకు తీసుకొచ్చినట్లు తెలిపారు. చోరీ చేసినవారికి ఆశ్రయం కల్పించడం, చోరీకి రెక్కీ చేయడంలో సాయం చేసిన నేపాల్‌కు చెందిన ఖమ్మంలో గుర్కాగా పనిచేసే అమల్‌భట్‌ను ఖమ్మంలో అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.5వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. చోరీకి పాల్పడిన వారిలో ఒకడైన మాలిక్‌మొల్లను విచారణ చేయగా చోరీలో నేపాల్‌కు చెందిన ప్రకాష్‌అనిల్‌కుమార్, నేపాల్‌కు చెందిన కడక్‌సింగ్ అహల్ వాలియా, నేపాల్‌కు చెందిన పురన్‌ప్రసాద్‌జోషి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన జషిమొద్దిన్‌లతో కలిసి చోరీచేసినట్లు అంగీకరించాడు.

రెక్కీ నిర్వహించి పథకం ప్రకారం చోరీ

ముందుగానే రెక్కీ నిర్వహించి నగల దుకాణం వెనుకభాగం నుంచి గ్యాస్ కట్టర్ సాయంతో బాత్‌రూం గోడకు రంధ్రం చేసి అందులో నుంచి దుకాణంలోని వెనుకభాగంలోని వెళ్లి బీరువాలో భద్రపరిచిన బంగారు ఆభరణాలు, కొంత నగదును అపహరించినట్లు ఒప్పుకున్నాడు. నగల దుకాణంలో సమీపంలో అద్దెకు తీసుకున్న ఇంటికి వెళ్లి చోరీ చేసిన బంగారు ఆభరణాలు, నగదును ఐదు భాగాలుగా పంచుకుని ఖమ్మంలో ఉండే యశోద, అమర్‌భట్‌ల వద్దకు వెళ్లి వారికి ఖర్చుల కోసం కొంత బంగారు ఆభరణాలు, నగదు ఇచ్చి వెళ్లినట్లు తెలిపాడు. చోరీ కేసులో ప్రధాన నిందితుడు ప్రకాష్‌అనిల్‌కుమార్, అమర్‌భట్ ఇద్దరు ఖమ్మంలో గుర్కాగా పని చేస్తున్నారు. డబ్బులు సరిపోక ఖమ్మంలో చోరీలకు పాల్పడి పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చి సూర్యాపేటలో నగల దుకాణంలో చోరీ చేసేందుకు రెక్కీ నిర్వహించి చోరీకి పాల్పడ్డారు. చోరీ కేసులో నేపాల్‌కు చెందిన ప్రధాన నిందితుడు ప్రకాష్‌అనిల్‌కుమార్, కడక్‌సింగ్ అహల్ హలియా, పురన్‌ప్రసాద్‌జోషి, పశ్చిమబెంగాల్‌కు చెందిన జషిమొద్దిన్ పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు. కేసులో నేరస్తులను పట్టుకున్న పోలీసులను అభినందించి వారికి రివార్డులు అందజేశారు. సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ వి. ప్రసన్నకుమార్, పట్టణ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు వెంకటయ్య, శివకుమార్, ఎస్ఐలు హరిక్రిష్ణ, శివతేజ, గోపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..ఆరోగ్యం

- శ్రావణ మాసం కావడంతో మహిళలు ఉపవాసానికి మొగ్గు
- దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు వైద్యుల సూచనలు పాటించాలి

(ఆంధ్రజ్యోతి -చింతపల్లి)

నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంతో పాటు వేంకటేశ్వరనగర్(మాల్)లో మహిళలు, యువతులు ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రధానంగా వాసవీమాత, సంతోషీమాత, వరలక్ష్మీ మాత, గ్రామదేవతలను నిత్యం భక్తిభావంతో పూజలు నిర్వహిస్తారు. ప్రస్తుతం శ్రావణమాసం కావడంతో మహిళలు ఉదయం, సాయంత్రం వేళ ల్లో తలస్నానం ఆచరించి ఉపవాస దీక్షలు ఉండి తమ ఇష్టదైవాలను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. అయితే మధుమేహం, రక్తపోటు ఉన్నవారు ఉపవాసానికి దూరంగా ఉండడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఆరోగ్యంగా ఉన్నవారు ఉపవాస దీక్షలు చేయడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది.ఉపవాసం ఉన్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు అంశాలను తెలియజేస్తూ ప్రత్యేక కథనం.

శ్రావణమాసంలో భక్తులు రోజు ఒక్కపూట భోజనం చేస్తారు. వరుస పండుగలను పవిత్రంగా భావించే చేసే ఉపవాసాలు ఆరోగ్యానికి ఎంతో మే లు చేకూరుతుందని ఆధ్యాత్మిక పండితులు, వైద్య నిపుణులు చెబుతున్నారు.

పాటించాల్సిన నియమాలు ఇవే..

ఉపవాస దీక్షను పాటించాలనుకునేవారు తగు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి. ప్రధానంగా అల్సర్, మధుమేహం, ఉన్నవారు, గర్భిణులు బాలింతలు, వృద్ధులు ఇతరత్రా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు వైద్యుల సూచనల ప్రకారం కచ్చితంగా ఆహారం తీసుకోవాలి.

పోషకాల శాతం..

ప్రకృతి సిద్ధమైన నిత్యం తినే పండ్లలో ఎన్నో పోషక విలువలు కలిగి ఉంటాయి. ఇందులో కొబ్బరి నీళ్లు, లాంటి వాటిల్లోనూ అనేక విటమిన్లు ఉంటాయని నిపుణులు వివరించారు.

పదార్థాల్లో ఉండే శక్తి	కేలరీల్లో
పాలు 250 ఎంఎల్	150
పండ్ల రసం 250ఎంఎల్	130 .
చిలగడ దుంప (స్వీట్ పొటాటో)	130
5 ఖర్జూరాలు	120
శనగలు కప్పు	200
రాగి మాల్ట్ 200 (ఎంఎల్)	150
వెజ్ సూప్ కప్పు	180



చింతపల్లి మండలకేంద్రంలోని సాయి సన్నిధిలో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు (ఫైల్)


జాగ్రత్తలు పాటించాలి



ఉపవాసంలో అన్నం తినకూడదనుకుంటే ద్రవ పదార్థాలు తీసుకోవచ్చు. బాదం పలుకులు కూడా తినవచ్చును. ఉపవాసాలతో ఆరోగ్యం బాగుపడాలే కానీ క్షీణించకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి. రాత్రిళ్లు తినడం, ఆలస్యంగా నిద్రపోవడం ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఉప్పు మానేసి, సహజ సిద్ధ ఆహారం తీసుకోవడం వల్ల కొంత వరకు మేలు జరుగుతుంది.

- శ్రీదేవి, వైద్యాధికారి, చింతపల్లి

అనేక ప్రయోజనాలు



సాత్వికాహారంతో భవంతుడి సన్నిధానంలో నామస్మరణతో సన్నిహితంగా నివసించడమే ఉపవాసానికి పరమార్థం. ఉపవాసాలతో శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, వైజ్ఞానికంగా అనేక ప్రయోజనాలు ఉంటాయి.

వైద్యుల రవీంద్రనాథ్‌శర్మ,
పండితుడు వెంకటేశ్వరనగర్

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



కాల్వ పనులను పరిశీలిస్తున్న సీపీఎం నాయకుల బృందం

నల్లగొండరూరల్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): బీవెల్లెంల ప్రాజెక్టు పరిధిలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామంలో అసంపూర్తిగా వదిలేసిన బీవెల్లెంల ప్రాజెక్ట్ కాల్వల పనులను సీపీఎం ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు పనుల కింద కాల్వలు తవ్వకుండా వదిలేశారని, చెరువులు కుంటలు నింపడానికి అసంపూర్తిగా ఉన్న కాల్వలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్లు గడిచినా ప్రాజెక్టు పనులు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులను గాలికి వదిలేసి గాలి మోటార్‌లో తిరుగుతున్నారని విమర్శించారు. శ్రీశైలం సొరంగ మార్గం పనులు పూర్తి చేస్తామని, పనులు చేసేందుకు వచ్చి చనిపోయిన కూలీల శవాలను కూడా బయటకు తీయలేని దుస్థితి నెలకొందని అన్నారు. బీవెల్లంల ప్రాజెక్టు కేవలం పర్యాటకకేంద్రంగా మారే పరిస్థితి ఉందని ప్రాజెక్ట్ కింద కాల్వలు ఒక్కటి కూడా పూర్తి చేయలేదని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసమర్థత వల్లే కాల్వలు పూర్తి కావడం లేదని అన్నారు. ప్రాజెక్టు కాల్వలకు డబ్బు లేదనే సాకు సరికాదని, రైతులకు అవసరమైన ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

ఎస్ఎల్‌బీసీ కింద ఉన్న అనేక కాల్వలకు నిధులు కేటాయించకుండా పిల్ల కాల్వలను వదిలేశారని అన్నారు. కేవలం చెరువులు, కుంటలు నింపడానికి మాత్రమే ప్రాజెక్టు పనికొచ్చే విధంగా చేశారని అన్నారు. వెంటనే పిల్ల కాల్వలు పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీరందించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో ప్రాజెక్టులపై పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, నాయకులు కొండ అనురాధ, పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కొడుకు ప్రేమ వివాహం

కుమార్తెల పేరిట ఆస్తి వీలునామా రాసిన తండ్రి

- దుకాణం ముందు బైఠాయించిన నవ దంపతులు



దుకాణం ఎదుట నిరసన తెలుపుతున్న జ్ఞానేశ్వర్, సౌమ్య

భువనగిరి టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పెద్దల అనుమతితో చేసుకున్న ప్రేమ వివాహం చివరికి వరుడి కుటుంబంలో చిచ్చు పెట్టింది. ఈ మేరకు భువనగిరి పట్టణానికి చెందిన వ్యాపార కుటుంబానికి చెందిన జ్ఞానేశ్వర్ తన స్నేహితురాలైన గుండాల మండలం సుద్దాలకు చెందిన సౌమ్యతో ఇరు కుటుంబాల అంగీకారంతో నాలుగు నెలల క్రితం వివాహం చేసుకున్నారు. కానీ అప్పటినుంచి ఆగ్రహంగా ఉన్న జ్ఞానేశ్వర్ తండ్రి శనివారం తన ఆస్తిని తన ఇద్దరు కుమార్తెల పేరిట వీలునామా రాయడంతో పాటు కొడుకు, కోడలును ఇంటి నుంచి వెళ్లిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంతేకాక కొడుకు పై దాడి చేశాడు. దీంతో ఆ నవ దంపతులు దుకాణం ముందు ధర్నాకు దిగారు. చివరికి పంచాయతీ పోలీస్ స్టేషన్‌కు చేరడంతో తాత్కాలికంగా సద్దుమణిగింది. కానీ ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది.

నేడు దేవరకొండలో పింఛన్‌దారుల మహాసభ



సమావేశంలో మాట్లాడుతున్న గోవిందు నరేష్‌మాదిగ

కొండమల్లేపల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు అన్ని రకాల చేయూత పింఛన్లు రూ.4వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా దేవరకొండలో ఆది వారం నిర్వహించనున్న దివ్యాంగులు, చేయూత పెన్షన్‌దారుల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ కోరారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో జరిగిన చేయూత పింన్‌దారుల సమావేశంలో మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛన్ డబ్బులు పెంచాలని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీఎస్ మండల ఇన్‌చార్జి అందుగుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎదుళ్ల ఎల్లయ్యమాదిగ, వంగూరి ప్రసాద్, బన్ని, ఇద్దయ్య, జాను, బాలకృష్ణ రమేష్ పాల్గొన్నారు.

యాదగిరి క్షేత్రంలో భక్తుల రద్దీ

- స్వామిని దర్శించుకున్న 48వేల మంది భక్తులు ● నిత్య ఆదాయం రూ.50.84లక్షలు



ఉత్సవమూర్తులకు హారతి నివేదిస్తున్న ప్రధానార్చకుడు

యాదగిరిగుట్ట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మూడు రోజుల పాటు (శుక్ర, శని, ఆదివారం) వరుస సెలవుల నేపథ్యంలో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఉభయ క్యూలైన్లల్లో రద్దీ నెలకొంది. రూ.500 టికెట్టుతో 1,284 వాహనాలు కొండపైకి చేరుకోగా రూ.6.42లక్షల ఆదాయం, బ్రేక్ దర్శన టిక్కెట్ల ద్వారా రూ.4.44లక్షల ఆదాయం సమకూరింది. సుమారు 48వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా ప్రత్యేక దర్శనానికి అరగంట, ఉచిత దర్శనానికి గంట సమయం పట్టినట్లు భక్తులు తెలిపారు. ఆలయ ఉత్తర దిశలో భక్తులు ఫొటో దిగేందుకు పోటీపడ్డారు. భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేశారు. ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాలల్లో వద్ద కూడా రద్దీ నెలకొంది. ఇదిలా ఉండగా, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామికి శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు జరిగాయి. సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో వైభవంగా చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.50,84,453 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్.వెంకట్రావ్ తెలిపారు. కాగా, ప్రతి వారం జరిగే సంగీత సభల్లో భాగంగా మహతి మ్యూజిక్ అకాడమీ (హైదరాబాద్) వీణవాద్యం భక్తులను ఆకట్టుకుంది.

ప్రముఖుల రాక

స్వామివారిని దర్శించుకునేందుకు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి రాజ్‌నీష్‌గుప్తా, తెలంగాణ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా వేర్వేరుగా యాదగిరిగుట్టకు వచ్చారు. గర్భాలయంలోని స్వయంభువులకు ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు. ఇరు కుటుంబాలకు వేద మండపంలో పండితులు వేదాశీర్వచనం చేయగా, అధికారులు లడ్డు ప్రసాదం, స్వామివారి చిత్రపటాలను అందజేశారు.

కొనసాగుతున్న కృష్ణమ్మ, మూసీ పరవళ్లు

- సాగర్‌కు స్వల్పంగా పెరిగిన వరద
- 20 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

నాగార్జునసాగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద రాక స్వల్పంగా పెరిగింది. దీంతో సాగర్ 20 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రానికి 1,44,694 క్యూసెక్కుల వరద రాక ఉండగా, శనివారం సాయంత్రానికి 1,99,544 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతోంది. ఇదిలా ఉండగా, శనివారం సాయంత్రానికి సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం 587.50 అడుగులకు చేరుకుంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 587.50 అడుగులుగా (305.8030 టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 6,006 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 2,067 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,217 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, 26 క్రస్ట్‌గేట్లలో 20 క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 1,56,760 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 1,95,450 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 1,99,544 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది. వరద కాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు.

ఎడమ కాలువకు నీటి విడుదల పునరుద్ధరణ

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఎడమ కాలువలకు శనివారం సాయంత్రం ప్రాజెక్టు అధికారులు నీటి విడుదలను పునరుద్ధరించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈ నెల 13వ తేదిన ఎడమ కాలువకు అధికారులు నీటి విడుదలను నిలిపివేశారు. వర్షాలు తగ్గడంతో మరల శనివారం సాయంత్రం ఎడమ కాలువకు నీటి విడుదలను పునరుదద్ధరించారు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రానికి సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం 587.50 అడుగులకు చేరుకుంది. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా ప్రస్తుతం 587.50 అడుగులుగా (305.8030 టీఎంసీలు) గా ఉంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 6006 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలులవ ద్వారా 2067 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,217 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని,26 క్రస్టు గేట్లలల్లో 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేరకు ఎత్తి 1,56,760 క్యూసెక్కుల నీటిని దిగువకు విడులద చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 1,95,450 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 1,99,544 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతుంది,వరద కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు.

మూసీకి మళ్లీ పెరిగిన వరద ఉధృతి



మూసీ ప్రాజెక్టు 4క్రస్టుగేట్లతో వరద నీరు

కేతేపల్లి/ వలిగొండ/ శాలిగౌరారం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు దిగువన గల మూసీ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతోంది. ఎగువ మూసీ పరివాహక ప్రాంతాలతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో పది రోజులకు పైగా కురుస్తున్న భారీ వర్షాలకు మూసీ నదికి చేరిన వరద నీరంతా దిగువన గల మూసీ రిజర్వాయర్‌కు చేరుతోంది. దీంతో మూసీ ప్రాజెక్టు 10 రోజులుగా వరద నీటితో పొంగి పొర్లుతోంది. ఈ క్రమంలో శుక్రవారం భారీగా వచ్చిన ఇన్‌ఫ్లో శనివారం ఉదయానికి కొంత తగ్గుముఖం పట్టండంతో పాటు రోజంతా భారీగా వరద నీటి విడుదలతో ప్రాజెక్టు నీటిమట్టం అడుగు మేర తగ్గి 641.80అడుగులకు పడిపోయింది. దీంతో శుక్రవారం ప్రాజెక్టు 9క్రస్టుగేట్లు ఎత్తి 11వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదిలిన అధికారులు శనివారం ఉదయం 4, 5, 6, 7, 12నెంబరు క్రస్టుగేట్లను పూర్తిగా మూసి వేశారు. అలాగే 3అడుగులు ఎత్తి ఉన్న ప్రాజెక్టు 2, 3, 8, 10నెంబరు క్రస్టుగేట్లను 1అడుగుకు తగ్గించి వరద నీటి విడుదలను 2460క్యూసెక్కులకు చేర్చారు. ఇన్‌ఫ్లో 13254.45క్యూసెక్కులుగా నమోదయ్యింది. శనివారం ఉదయం 10గంటల ప్రాంతంలో ఎగువ ఇన్‌ఫ్లో క్రమంగా పెరిగి 12007.26క్యూసెక్కులుగా నమోదయ్యింది. దీంతో అప్పటి వరకు 1అడుగు మేర ఎత్తి ఉంచిన క్రస్టుగేట్లను 2అడుగులకు పెంచిన అధికారులు 8633.86క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టుకు 139.86క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుంది. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల మూసీ ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 642.30అడుగులు (3.78టీఎంసీలు)గా ఉంది. వలిగొండ మండలంలోని సంగెం గ్రామపరిధిలో భీమలింగం వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సంగెం బొల్లెపల్లి గ్రామాల నడుమ ఉన్న కల్వర్టు పైనుంచి వరద నీరు అంతకంతకూ పెరుగుతోంది. ముందుస్తుగా అధికారులు ఆ మార్గం గుండా రాకపోకలను నిలిపివేశారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం గురజాల యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం మానాయికుంట గ్రామాల మధ్యనున్న మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తూ పలువురిని ఆకర్షిస్తోంది.

డిండికి దండిగా కొనసాగుతున్న వరద



అలుగుపోస్తున్న డిండి రిజర్వాయర్‌ను సందర్శిస్తున్న పర్యాటకులు

డిండి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): దుందుభివాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో డిండి రిజర్వాయర్‌కు వరద ప్రవాహం దండిగా(ఎక్కువగా) కొనసాగుతోంది. ఎగువ నుంచి 800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉన్నట్లు ప్రాజెక్టు జేఈ పరమేష్ శనివారం తెలిపారు. అంతే మోతాదులో దిగువకు నీరు విడుదల అవుతోందన్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 36అడుగులు(2.4 టీఎంసీలు) గరిష్ఠస్థాయికి చేరింది. దీంతో గత మూడు రోజులుగా డిండి రిజర్వాయర్ ఓవర్‌ఫ్లో అవుతుండడంతో ప్రాజెక్టుకు సందర్శకుల తాకిడి పెరిగింది. శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న డిండి రిజర్వాయర్ వద్ద శ్రీశైలం వెళ్లే యాత్రికులు కొద్దిసేపు ఆగి డిండి రిజర్వాయర్ అందాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరిస్తున్నారు.

నేడు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక పోటీలు

నల్లగొండ స్పోర్ట్స్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి నల్లగొండ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడా జట్ల ఎంపిక పోటీలు ఈనెల 17 వ తేదీన పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లోగల విద్యుత్ పోల్ క్రీడామైదానంలో నిర్వహించనున్నట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అవిశెట్టి బయ్యన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 9441364104 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

జ(నా)ల సవ్వడి

- కళకళలాడిన నాగార్జునసాగర్ పరిసరాలు
- లాంచీస్టేషన్ వద్ద ఇబ్బందులు పడిన పర్యాటకులు



లాంచీ వద్ద పర్యాటకుల రద్దీ

నాగార్జునసాగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్‌లో ఓ వైపు జల సవ్వడి, మరో వైపు జనసందడి నెలకొంది. నాగార్జునసాగర్ 20 క్రస్టు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో వరుస సెలవుదినాలు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పర్యాటకులు అధికసంఖ్యలో తరలివచ్చారు. దీంతో సాగర్ పరిసరాలన్నీ పర్యాటకులతో సందడిగా మారాయి. ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి వెళ్లే దారితో పాటు ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సరిహద్దులో ఉన్న కొత్త వంతెనపై కూడా భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. దీంతో సీఐ శ్రీనునాయక్ తన సిబ్బందితో ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. సాగర్‌కు వచ్చే వాహనాలను పాత పోలీస్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేయించారు.

పోటెత్తిన పర్యాటకులు

వరుస సెలవు దినాలు కావడంతో సాగర్‌కు శనివారం పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాలైన బుద్ధవనం, కొత్త వంతెన, జలవిద్యుత్ కేంద్రం, అనుపు, ఎత్తిపోతల తదితర ప్రాంతాల్లో పర్యాటకుల సందడి నెలకొంది. జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు తరలివెళ్లారు. దీంతో నాగార్జునకొండకు నాలుగు ట్రిప్పుల లాంచీలు, జలాశయంలో మూడు జాలీ ట్రిప్పులు లాంచీలు నడిపినట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

లాంచీలో పరిమితికి మించి పర్యాటకులు

సాగర్‌కు ఎగువ నుంచి వరద ఉధృతంగా వస్తున్నా జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు వెళ్లే పర్యాటకులను లాంచీల్లో పరిమితికి మించి ఎక్కించారని పర్యాటకులు ఆరోపిస్తున్నారు. ఒక్కో లాంచీలో 150మందికి సరిపడా సీట్లు, లైఫ్ జాకెట్లు ఉన్నా ఒక్కొక్క లాంచీకి 300 మందిని ఎక్కించారని పర్యాటకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా కొంత మంది పర్యాటకులను నాగార్జునకొండపై వదిలేశారని పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ పర్యాటకశాఖ పర్యాటకుల భద్రతను ఏ మాత్రం పట్టించుకోకుండా కనీసం లైఫ్ జాకెట్‌లు కూడా లేకుండా లాంచీలను ఎలా నడుపుతారని పలువురు పర్యాటకులు అప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తమ ప్రాణాలకు ఎవరు బాధ్యులని పర్యాటకులు వాపోతున్నారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మంత్రిని కలిసిన డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పీఏసీఎస్‌లు, డీసీసీబీ పాలకవర్గాల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించినందుకుగాను శనివారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలతో వ్యవసాయాన్ని పండుగగా మారుస్తుందన్నారు. సహకార బ్యాంకుల బలోపేతం కోసం మరో ఆరు నెలల పాటు పాలకవర్గాల గడువును పొడిగించినట్లు తెలిపారు. పాలకవర్గాలు రైతుల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున పథకాలను అమలుచేయాలని సూచించారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 3వేల కోట్ల టర్నోవర్‌తో ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వలంటీర్‌కు ఒక నెల వేతనం అందజేత

నార్కట్‌పల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండలంలోని చిన్ననారాయణపురం ప్రాథమిక పాఠశాలలో టీచర్ల కొరతతో నియమించిన వలంటీర్ రేణుక ఒక నెల వేతనం రూ.7,500లను అదే గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మెరుగు శ్రవణ్ కుమార్ అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె వేతనాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వాన్ ఫౌండర్ మామిళ్ల సత్తిరెడ్డి, పూర్వ విద్యార్థులు నరాల నర్సింహ, స్వామినాథ, జానయ్య, వెంకన్న, బిక్షం పాల్గొన్నారు.

నేడు ఈదులూరులో వైద్య శిబిరం

కట్టంగూరు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఈదులూరు గ్రామంలో ఆదివారం కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూరు కింగ్స్ అధ్యక్షుడు చిక్కు శేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట లయన్స్ కంటి ఆస్పత్రి సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కవి చక్రవర్తి మృతి సాహితీ లోకానికి తీరనిలోటు

నల్లగొండకల్చరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కవి విమర్శకుడు, రంగస్థల నటుడు తంగిరాల చక్రవర్తి గుండెపోటుతో అకాల మృతి సాహితీలోకానికి తీరని లోటని తెలంగాణ సాహితీ జిల్లా కమిటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, సాగర్ల సత్తయ్య, బండారు శంకర్, ఉప్పలయ్య అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కవి, విమర్శకులుగా సాహితీలోకానికి మంచి సేవలు అందించారని, అదే విధంగా రంగస్థల రంగానికి నటుడిగా విభిన్నపాత్రలు పోషించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు.

రోడ్లు బాగుపడేదెప్పుడో?


అధ్వానంగా మారిన శాలిగౌరారం గ్రామ పీఆర్ రోడ్డు

- నరకకూపాలుగా మారిన రహదారులు
- అడుగడుగునా గుంతలు,
- ప్రయాణికుల అవస్థలు..
- పట్టించుకోని అధికారులు

శాలిగౌరారం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలో ఏ రోడ్డు చూసిన ఏమున్నది గర్వకారణం.. సమస్తం గుంతలమయం.. గతుకుల రోడ్లతో..ప్రయాణికుల అయోమయం.... అన్న చందంగా మారాయి. ఈ గుంతలరోడ్లపైన ఎన్నోసార్లు ఎంపీ, ఎమ్మెల్యే వెళ్లినా ఇంత వరకు రోడ్ల మరమ్మతులకు హామీలు తప్ప ఆచరణలో ఆమడదూరంగా ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శాలిగౌరారం మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్లు ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రోడ్ల రూపురేఖలే మారిపోయాయి. ఫలితంగా ఈ రోడ్లపై కనీసం పాదచారులు కూడా నడవలేని పరిస్థితి నెలకొంది. అడుగడుగునా గుంతలతో గంట ప్రయాణం రెండు గంటలు పడుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. మరికొన్ని రోడ్లు వర్షం పడినపుడు కుంటలను తలపిస్తున్నాయి. నకిరేకల్ -గురజాల ప్రధాన రహదారిలో రామగిరి నుంచి గురజాల వరకు ఉన్న ఆర్‌బీ రోడ్డు 3 కిలోమీటర్లు అధ్వానంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఇదే రోడ్డు అమ్మనబోలు, మోత్కూరు వరకు, అడ్డగూడూరు, తిరుమలగిరి వరకు అనుసంధానంగా ఉండటం వల్ల నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. అడుగడుగునా గుంతలు, కంప చెట్లతో నరకకూపంగా మారడంతో ఈ రోడ్డులో ప్రయాణం అంటేనే భయపడుతున్నారు. గురజాల గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఈ రోడ్డు పెద్ద గుంతలాగా మారి కుంటను తలపిస్తోంది. ఈ రోడ్డును పదేళ్ల క్రితమే డబుల్ రోడ్డుగా మార్చే అవకాశం ఉన్నా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే ఈ 3 కిలోమీటర్ల రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు. శాలిగౌరారం బస్ స్టేజీ నుంచి హాస్పిటల్ మార్గంలో దొనబండ భైరవునిబండ ఎక్స్‌రోడ్డు వరకు ఉన్న పంచాయతీరాజ్ విభాగం రోడ్డు కూడా అస్తవ్యస్తంగా మారింది. ఈ రోడ్డును దాదాపు 25 ఏళ్ల క్రితం బీటీగా మార్చారు. ఇంతవరకు ఈ రోడ్డు కు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో కంక రతేలి గుంతలతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. నిత్యం ఎంతో రద్దీగా ఉండే ఈ 2 కిలోమీటర్ల రోడ్డును సీసీతో డబుల్ రోడ్డుగా మార్చాలని శాలిగౌరారం గ్రామస్థులు కోరుతున్నారు. శాలిగౌరారం మార్కెట్ అంబేడ్కర్ చౌరస్తా నుంచి భైరవుని బండ మీదుగా అమ్మనబోలు వరకు ఉన్న రోడ్డు కూడా అధ్వానంగా మారింది. వంగమర్తి నుంచి గురజాల వరకు, పావురాలగూడెం నుంచి చౌల్లగూడెం వరకు, ఊట్కూరు నుంచి బండమీదిగూడెం వరకు, శాలిగౌరారం నుంచి వయా ఆకారం నుంచి కట్టంగూరు వరకు, శాలిలింగోటం నుంచి అంబారిపేట వరకు, శాలిలింగోటం నుంచి తుడిమిడి వరకు, అంబారిపేట నుంచి చిత్తలూరు వరకు ఉన్న రోడ్లు అస్తవ్యస్తంగా తయారై రాకపోకలకు అంతరాయం కలుగుతున్నా పట్టించుకోనేనే నాథుడే లేడని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు బాగా లేనందున ప్రమాదాలు కూడా నిత్యం జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇక్కడి రోడ్ల అస్తవ్యస్తం మారడంతో ఆర్టీసీ అధికారులు బస్సులు కూడా నడపడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ రోడ్లకు మరమ్మతులు చేయించి రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి



శాలిగౌరారం మండలంలోని ప్రధాన రోడ్లన్నీ అస్తవ్యస్తంగా మారాయి. ఏగ్రామానికి వెళ్లాలన్నా రహదారులన్నీ గుంతలమయం, కంపచెట్లతో అధ్వానంగా మారాయి. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా శాలిగౌరారం రోడ్లు మాత్రం మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. వర్షాకాలం వచ్చిందంటే రోడ్లన్నీ గుంతలమయంగా ఉండటం వల్ల వరదనీటితో చిన్న చిన్న కుంటలుగా కనిపిస్తున్నాయి. రోడ్లు బాగా లేనందు వల్ల బస్సులు కూడా సరిగ్గా రావడం లేవు.వెంటనే సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్ని రోడ్లను పక్కాగా ఏర్పాటు చేయాలి.

- కంది మహేష్, శాలిగౌరారం

ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి


రాములుకు ఎల్‌వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాలు వైద్య చికిత్సలకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండల కేంద్రం కేతేపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పోతెపాక రాములు గుండెచికిత్సకు అవసరమైన రూ.2.70 లక్షల ఎల్‌వోసీ మంజూరు పత్రాన్ని ఆయన శనివారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాయం అందించడంలో పార్టీలకతీతంగా వ్యవహరిస్తానన్నారు. రాజకీయ పార్టీల పట్టింపులు లేకుండా ప్రభుత్వ సాయానికి అర్హులైన వారందరికీ సహాయమందిస్తానన్నా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొజ్జ సుందర్, మట్టి సాల్మన్, వేణు, వెంకన్న, దిలీప్ పాల్గొన్నారు.

మునుగోడు అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

మునుగోడు, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఈప్రాంత అభివృద్ధిపైనే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి నారబోయిన రవిముదిరాజ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేకు పార్టీలు కాదు, వ్యక్తిగత ఎజెండాలు ఏమి లేవు. ఈ ప్రాంత ప్రజలు అంటే ప్రేమ ఉందన్నారు. అందుకోసమే ఈ ప్రాంతం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందాలన్నదే ఆయన ఆకాంక్ష అని అన్నారు. ఆయన మనసెరిగి ఇక్కడి ప్రజలు మళ్లీ ఆదరించి ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించుకున్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాత్రం ఈ ప్రాంతం, ప్రజలపై కాకుండా తన వ్యక్తిగత అభివృద్ధిపైనే అధిక శ్రద్ధ చూపేవాడని, బీసీ వర్గాల నేతలను ఎదగనీయకుండా అడ్డుకునే మనస్సు ఆయనదని విమర్శించారు. ఆయన కపట ప్రేమను గుర్తించిన ప్రజలు గత ఎన్నికల్లో ఓడించారని తెలిపారు.

మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం


మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న రామకృష్ణ గౌడ్

శాలిగౌరారం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండల కేంద్రంలో పేద కుటుంబానికి చెందిన సామాజిక కార్యకర్త బండారు మహేష్ కుటుంబానికి చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణగౌడ్ అండగా నిలిచారు. మహేష్ అకాల మృతి బాధాకరమని రామకృష్ణగౌడ్ అన్నారు. మహేష్ చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు బల్లెం వెంకటయ్య కూడా రూ.10వేలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బి. శ్రీనివాసులు, డెంకల సత్యనారాయణ, వడ్లకొండ పరమేష్, చిత్తలూరి జీడికల్లు, కుతాటి సోమయ్య, బండారు రఘు, నిమ్మల శంకర్, శ్రీనివాస్, చినమహేష్, వెంకటేష్, రామకృష్ణ, శివశంకర్, రమేష్ పాల్గొన్నారు.

గృహప్రవేశాలకు సిద్ధం

(5వ పేజీ తరువాయి)


తేలకంటిగూడెంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి (ఫైల్)

ఇంటి నిర్మాణానికి ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం విడతల వారీగా రూ.5లక్షలు చెల్లిస్తోంది. జిల్లాలో సైతం ఇప్పటివరకు 3,500ఇళ్లకు సంబంధించి బిల్లులు చెల్లించారు.

ఇందిరమ్మ ఇళ్ల వేగవంతానికి కార్యాచరణ

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు అధికార యంత్రాంగం కార్యాచరణ అమలు చేస్తోంది. ప్రధానంగా ఇళ్లు మంజూరయినా నిర్మాణాలు మొదలుపెట్టని వారిని గుర్తించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. పూర్తి నిరుపేదలు, ఇళ్లులేనివారికి మాత్రమే మొదటిదశలో మంజూరు చేయడంతో వారికి ఆర్థిక వనరులు సైతం అందుబాటులోలేని పరిస్థితితో నిర్మాణాలు జాప్యమవుతున్నాయి. మరికొందరు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు లేకపోవడంతో ఇల్లు మంజూరైనా నిర్మాణం చేపట్టలేని దుస్థితి నెలకొంది. ఇలాంటి వారికి ఇళ్ల స్థలాలను సైతం త్వరితగతిన అందించేందుకు ఎమ్మెల్యేలు, అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. ఇసుక, ఇనుము, సిమెంట్ సరఫరాపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

అన్ని దశల్లోనూ జాప్యమే!

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో అడుగడుగునా జాప్యం నెలకొంది. మొత్తం 17,995 ఇళ్లు మంజూరవగా, అందులో ఇప్పటివరకు 12,474 ఇళ్లు గ్రౌండింగ్ చేయగా, బార్‌కోడ్ ఇచ్చారు. వీటిలో 4,796 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయి వరకు రాగా, 241 ఇళ్లు గోడలు పూర్తయ్యాయి. వీటిల్లో 72 ఇళ్లు మాత్రమే శ్లాబులు పూర్తవగా, అత్యంత స్వల్పంగా ఐదారు ఇళ్లు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తయి రంగులు వేసుకొని గృహప్రవేశాలకు సిద్ధమయ్యాయి. కేతేపల్లి మండలం ఇప్పలపల్లిలో ఒక ఇల్లు, వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెంలో మూడు ఇళ్లు పూర్తిగా నిర్మాణం పూర్తవగా, తేలకంటిగూడెంలోనూ మరో ఐదిళ్లు దాదాపు నిర్మాణం పూర్తయాయ్యయని చెబుతున్నారు. ఈనెల 21వ తేదీని లాంచనంగా జిల్లాలో కనీసం ఐదిళ్లనైనా ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

నిర్మాణాలు వేగంగా పూర్తిచేసేలా చర్యలు

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. వర్షాలతో మేస్త్రీలు అందుబాటులో లేకపోవడం, ఇసుక లభ్యత లేకపోవడం వంటి ఇబ్బందులున్నప్పటికీ పనులు ఆగకుండా ప్రయత్నాలు చేస్తున్నాం. బిల్లులు కూడా చెల్లిస్తున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన కాలవ్యవధిలో ఇళ్లను పూర్తిచేయిస్తాం. ఈనెల 21న ఐదారు ఇళ్లల్లో గృహ ప్రవేశాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

- రాజ్‌కుమార్, గృహనిర్మాణసంస్థ పీడీ

సొంతింటి కల నేరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది



మాకు సొంతిల్లు లేక గుడారాల్లో ఉండి ఎన్నో అవస్థలు పడ్డాం. మా బాధ తీర్చేందుకు మంత్రి వెంకటరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. బిల్లులు కూడా వస్తున్నాయి. ఈనెలలో మా ఇంటి పని పూర్తవుతుంది. మా సొంతింటి కల నెరవేరుతుండటంతో ఆనందంగా ఉంది.

- సత్యవతి, తేలకంటిగూడెం, కనగల్

వైభవంగా బంగారు
మైసమ్మ ఆలయ వార్షికోత్సవం


మైసమ్మ అమ్మవారు

నల్లగొండ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): అన్నెపర్తి నేచర్ స్మార్ట్ సిటీలోని బంగారు మైసమ్మ దేవాలయంలో మూడవ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, పూజలు చేసి, హోమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు కొకుంట్ల భీష్మారెడ్డి, శోభారాణి దంపతులు ప్రత్యేకంగా హోమం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కల్లెం వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికిని దర్శించుకుని పూజలు చేశారు. ఆదివారం కాలనీవాసులు అమ్మవారికి బోనాలు తీసి, వనవాసం వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు నరందాస్ సైదాబాబు, ఎ. నర్సిరెడ్డి, ఎన్.కృష్ణ, జె.జానారెడ్డి, వై.నర్సిరెడ్డి, కె. సాగర్, బి.జానకిరాం, జి. శ్రీనివాస్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, రామచంద్రరావు, దామోదర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అరవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు పట్టణంలో పలు ప్రాంతాలకు
విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండటౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతులు, లైన్ షిఫ్టింగ్ పనుల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తనున్నట్లు ఏడీఈ ఎం.వేణుగోపాలాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ వన్ పరిధిలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా 11 కేవీ లైన్ షిఫ్టింగ్ పనుల కోసం గొల్లగూడ ఫీడర్ పరిధిలోని మిర్యాలగూడ రోడ్డు, బీటీఎస్, దుర్గాకాలనీ, కలెక్టరేట్, ఫారెస్ట్ ఆఫీస్ రోడ్డు, శివాలయం, డైట్ ఎదురుగా కాలనీలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా టౌన్ టూ పరిధిలో 11 కేవీ ఏబీ స్విచ్ మరమ్మతుల్లో భాగంగా ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు హైదరాబాద్ రోడ్డు నుంచి రామగిరిలోని రామగిరి ఆస్పత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎంఈవో నర్సింహకు పితృవియోగం

నార్కట్‌పల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి ఎంఈవో కూకుట్ల నర్సింహకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి కూకుట్ల బిక్షం వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నాయకులు మేకల రాజిరెడ్డి, మల్గ బాలకృష్ణ, కమ్మంపాటి వెంకటయ్య, నేతకాని సతీష్, కృష్ణయ్య, గడుసు శశిధర్‌రెడ్డి, దొడ్డి నర్సింహ, బాలెం బిక్షం, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్కూల్ బ్యాగుల అందజేత

నార్కట్‌పల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని నక్కలపల్లి జడ్పీ హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ బండ రమాదేవి సుమారు రూ.50 వేల విలువైన స్కూల్ బ్యాగులు, జామెట్రీ బాక్సులు, ల్యాబ్ పరికరాలను అందజేశారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవిబాబు, ఉపాధ్యాయులు చిలుముల బాల్‌రెడ్డి, నాగిరెడ్డి, లలిత, వెంకటాచారి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్టుల పంపిణీ

శాలిగౌరారం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం గురజాల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రూ. 20 వేల విలువైన షూస్, టై, బెల్టులు, ఐడీ కార్డులను గురజాల మాజీ సర్పంచ్, రైతుబంధు మండల అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ పంపిణీ చేశారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాచకొండ గణేష్, పనికెర కమలాకర్, అలకుంట్ల వెంకన్న, కోక మల్లయ్య, గూని మల్లయ్య, పనికెర రమేష్, రాచకొండ వెంకన్న, ముత్యాల రమేష్, వీరయ్య, సందీప్, చింటు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా కృష్ణాష్టమి వేడుకలు

● ఘనంగా ఉట్ల పండుగ ● కిటకిటలాడిన ఆలయాలు

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం యువకులు ఆనందోత్సాహాల మధ్య ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలు, పెరుగు, తేనెలతో కలిపిన బోనాన్ని ఉట్టి కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణల్లో అలరించారు. చిన్నారులు శ్రీకృష్ణుడిగా పిల్లనగ్రోవిని చేబూనగా వెన్నెతో కూడిన కడవలను రాధ గోపికలు ఎత్తుకునే వేషధారణల ప్రదర్శన చూపరులకు ఆకట్టుకున్నారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా చిన్నారులు ఉట్టిని కొట్టేందుకు పోటీపడ్డారు. ఉత్సాహంతో కేరింతలు కొడుతూ ఉట్టిని కొట్టేందుకు పోటీపడ్డారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీకృష్ణుడి గేయాలు ఆలపించారు.

కనగల్, మర్రిగూడ మండలాల్లో శాలిగౌరారం మండలంలోని పెర్కకొండారంలో కృష్ణాష్టమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రధాన కూడలిలా వద్ద చిన్నారుల సైతం శ్రీ కృష్ణుని వేషధారణలు కలిగి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు గోలినర్సిరెడ్డి, జగాల్‌రెడ్డి, క్రిష్ణవేణి, రవీందర్, నాయకులు సింగం మల్లేష్, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, కేశవరెడ్డి సైదులు, దేవరకొండ రమణ, మస్తాన్, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో యాదవసంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాదవసంఘం నాయకులు జడల మల్లేష్, జడల చినమల్లయ్య, సాగర్ల గోవర్ధన్, మల్లేషం, పరమేశం, సత్తయ్య, మధు పాల్గొన్నారు.

కట్టంగూరులోని లక్ష్మీనారాయణస్వామి దేవస్థానం వద్ద యాదవ కులస్థులు ఉట్టిని కొట్టి కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముక్కమాల మధు, ముక్కమాల లింగస్వామి, గట్టిగొర్ల శంకర్, గట్టిగొర్ల యాదయ్య, ముక్కమాల అశోక్, సత్తయ్య, శేఖర్ ఉన్నారు.

చిట్యాల మండలం తాళ్లవెల్లంల శివారులో గల ఆర్గానిక్ శ్రీకృష్ణమందిరంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గీతాచార్యులు కృపాశంకర్, నిర్వాహకుడు పామనగుళ్ల వెంకటేశ్వర్లు, మాలిగ రాజేంద్రకుమార్, ఎ. అమర్‌నాథ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, ఫణి, పి. జలంధర్, లింగస్వామి, కె. వెంకట్, పి. శ్రీనివాస్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లి: ఉట్టికుండను తీసుకువస్తున్న భక్తులు


కట్టంగూరులో ఉట్టి కొడుతున్న యువకులు

మునుగోడులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, చేనేత భవానీ సిల్క్ సంఘం మాజీ చైర్మన్ సింగం కృష్ణయ్య, యాదవ సంఘం నాయకులు చాపల శ్రీను, లింగస్వామి, శ్రీను, యాదయ్య పాల్గొన్నారు.

కేతేపల్లి మండలంలోని కేతేపల్లి, కొర్లపహాడ్, భీమారం, గుడివాడ, తుంగతుర్తి గ్రామాల్లో యువకులు ఆనందోత్సాహాల మధ్య పోటీలు పడి ఉట్లు కొట్టారు. వేడుకల్లో నకిరేకల్ మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల, కేతేపల్లి శివాలయ కమిటీ చైర్మన్ ఎస్.జేజయ్య, వివిధ పార్టీల నాయకులు జి.మాధవరెడ్డి, జె.వెంకటనర్సయ్య యాదవ్, బయ్య ముత్తయ్య, సీహెచ్.అంజయ్య, జె.వెంకన్న పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఉట్ల పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. దేవస్థాన ప్రధానార్చకుడు రామలింగేశ్వరశర్మ పూజలు చేశారు.

నకిరేకల్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉట్ల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం వేడుకలు ప్రారంభించారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, షీప్ అండ్ గోట్ రాష్ట్ర మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్, మునిసిపల్ చైర్‌పర్సన్ చెవుగోని రజితశ్రీనివాస్ పాల్గొన్నారు.


చిట్యాలలో ఉట్టి కొడుతున్న యువకులు

ఘనంగా ముత్యాలమ్మకు బోనాలు


బుడమర్లపల్లి గ్రామంలో ఊర బోనాలతో మహిళలు

కనగల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మండలంలోని బుడమర్లపల్లి గ్రామంలో శనివారం ముత్యాలమ్మతల్లికి గ్రామస్థులు ఘ నంగా బోనాలను సమర్పించారు. పసుపు, కుంకమతో బొట్టుపెట్టి వేపాకులతో అలకరించిన బోనం కుండలను ఎత్తుకుని తొలుత బొడ్రాయి వద్దకు చేరుకున్నారు. మహిళలు అటునుంచి ముత్యాలమ్మ గుడి వద్దకు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా చేరుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి పాడిపంటలను ప్రసాదించాలని మొక్కుకున్నారు. గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, కందుల మారయ్య, మామిడాల నర్సింహ్మా, కారింగు సతీష్‌గౌడ్, నగేష్, జానయ్య, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలి



కనగల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

కనగల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. శనివారం కనగల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్ర పెద్దలతో మాట్లాడి ఆ దిశగా చొరవ చూపాలన్నారు. మైనార్టీల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవద్దని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, నాయకులు కందుల సైదులు, అక్రమ్, సుల్తానా, ముత్యాలు, బిక్షం, ప్రవీణ్, యాదగిరి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	587.50 (305.8030)	1,99,544	1,96,976
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.30 (3.78)	10,098	8,633
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	171.5530 (40.5852)	1,66,154	1,96,778

చికెన్ ధరలు	లైవ్ : రూ.134	డ్రెస్ : రూ.200	స్కిన్‌లెస్ : రూ.225

గృహప్రవేశాలకు సిద్ధం

- 21న లాంఛనంగా గృహప్రవేశాలకు సన్నాహాలు
- నల్లగొండ నియోజకవర్గం తేలకంటిగూడెంలో 107 ఇళ్లు
- డేరాల్లో నివాసం ఉంటున్న 35 కుటుంబాలకు ఒకేచోట ఇళ్లు
- జిల్లాలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతంచేసేందుకు చర్యలు



వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు

నల్లగొండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): పేదల సొంతింటి కల నెరవేరుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం బాలారిష్టాలు దాటి ఒక్కోఅడుగు ముందుకు వేస్తోంది. ఈనెల 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలను లాంఛనంగా చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. మొదటి విడత ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం ఒక్క ఇంటి గృహప్రవేశమైనా చేపట్టేలా పనులు కొనసాగిస్తున్నారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని తేలకంటిగూడెంలో దశాబ్దాలుగా డేరా ఇళ్లల్లో నివసిస్తూ సంచారజీవితం గడిపే నిరుపేదల కుటుంబాలతో పాటు, గ్రామంలో ఇళ్లులేనివారికి కలిపి ఒకే చోట 107 ఇళ్లను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా మంజూరు చేయించారు.

● గుడిసెవాసులు మురిసేలా..



నల్లగొండ నియోజకవర్గం పరిధిలోని కనగల్ మండలం తేలకంటిగూడెంలో 107 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామంలో ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు గ్రామానికి 107 ఇళ్లను మంజూరు చేశారు. అందులో వడ్డెరకాలనీకి చెందిన డేరా ఇళ్లల్లో నివాసం ఉంటున్న 35 మందికి ఒకే చోట ఇంటిని నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వడంతో అక్కడ కాలనీ నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. గ్రామంలో మిగిలిన 72 ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు ప్రారంభించారు. ఈనెల 21వ ఈ గ్రామంలో కనీసం మూడు ఇళ్ల గృహప్రవేశాలు చేయించేలా అధికారులు ప్రయత్నిస్తున్నారు. మంత్రి వెంకట్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇళ్లు మంజూరు చేయడం, నిర్మాణాలను పూర్తిచేసుకొని త్వరలోనే గృహప్రవేశాలు చేస్తామని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అంతేగాక నిర్మాణంలోనూ ఆటంకాల్లేకుండా అన్నివిధాలా మద్దతు ఇవ్వడంతో ఈ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకాలనీ దాదాపు సిద్ధమైంది. జిల్లాలో పదేళ్ల తర్వాత మళ్లీ ఇందిరమ్మ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు షురూ అవడంతో నిరుపేదలు సొంతింటి కల నెరవేర్చుకునే దిశగా అడుగులు పడుతున్నాయి.

ఇసుక కొరత, ఆర్థిక ఇక్కట్లతో నిర్మాణాల్లో జాప్యం

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత, ఇనుము, సిమెంట్ ధరలు పెరిగిపోవడం, ఇంటి నిర్మాణ మేస్త్రీల కొరత వంటి కారణాలతో జాప్యం జరుగుతోంది. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుకను స్థానికంగా అందుబాటులో ఉన్న వాగుల వద్ద ఏర్పాటు చేసిన రీచ్‌ల నుంచి, శాండ్‌బజార్ నుంచి ఉచితంగా కేటాయిస్తున్నా, వర్షాలు, వరదలతో వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో రీచ్‌లలో ఇసుక తవ్వకాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు ఇందిరమ్మ ఇళ్లకు సిమెంటు, ఇనుమును అందుబాటులో ఉండే ధరలకే ఇప్పించాలని సూచిస్తూ ధరల నిర్ణయ కమిటీలను ఏర్పాటు చేసినా అవి క్షేత్రస్థాయిలో పనితీరు కనబరచకపోవడంతో లబ్ధిదారులు వ్యాపారులు అడిగినంత ఇచ్చుకొని సామగ్రి కొనుగోలు చేయాల్సి వస్తోంది. వర్షాకాలం మొదలవడం, వ్యవసాయపనులు ఉధృతమవడంతో గృహనిర్మాణ మేస్త్రీలు, కూలీలు సైతం అందుబాటులో ఉండటం లేదు. దీంతో జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇచ్చినా నిర్మాణంలో జాప్యం కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 17,995 ఇళ్లు మంజూరైతే, 72 మాత్రమే శ్లాబులు పూర్తయి ప్లాస్టరింగ్ దశకు చేరాయి. వాటిలో ఈనెల 21న కనీసం ఐదిళ్లలో గృహప్రవేశాలు చేయించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందిరమ్మ పథకం కింద

మిగతా 8వ పేజీలో...

మార్కెట్‌లో లెక్కల
మాయాజాలం



- ధరలు, తూకం సక్రమంగానే ఉన్నా లెక్కల్లో తేడాలు
- వాస్తవ బిల్లులపై సుమారు 20శాతం దోపిడీ
- నష్టపోతున్న వినియోగదారులు
- అప్రమత్తతతోనే నివారణ సాధ్యమంటున్న నిపుణులు

పట్టణానికి చెందిన ఓ ఉద్యోగి రైతు బజార్‌కు వెళ్లాడు. ఎప్పుడూ కొనుగోలు చేసే వ్యాపారి వద్దే కుటుంబానికి సరిపడా కూరగాయలు కొనుగోలుచేశాడు. కొనుగోళ్లు పూర్తయ్యాక ఆ వ్యాపారి కాలిక్యులేటర్‌లో లెక్కచేసి చెప్పిన రూ.345 చెల్లించి కవర్‌తో ఆ ఉద్యోగి బైక్ వద్దకు వచ్చాడు. ఎందుకో అతడికి ఎక్కువ చెల్లించినట్టు అనుమానం వచ్చింది. వెంటనే వ్యాపారి వద్దకు వెళ్లి కాగితంపై లెక్క వేయించాడు. రూ.43 తేడా వచ్చింది. ఆ ఉద్యోగి ఆగ్రహం వ్యక్తం చేయగా, పొరపాటైందని రూ.43 తిరిగి ఇచ్చేశాడు. ఇలా నిత్యం ఎంతోమంది వినియోగదారులు మోసానికి గురవుతున్నారు.

భువనగిరి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మార్కెట్‌లో మనకు చేప్పే ధర, తూకం సక్రమమే.. కానీ చివరికి వేసే లెక్కలు.. కూడికల్లో తేడాలుంటున్నాయి. కొసరి కొసరి కొనుగోలు చేశామని మనం లోలోన ఫీల్ అవుతుంటాం. మరికొందరు తమ టాలెంట్‌ను నలుగురికి చెప్పుకొని గర్వంగా ఫీల్ అవుతుంటారు. ఇదంతా నాణానికి ఒక వైపైతే మరోవైపు పలువురు వ్యాపారులు కొనుగోలుదారుల నుంచి అసలుకు మించి రాబడుతున్నారు. ఇదేమీ తెలియని వినియోగదారులు వ్యాపారులు చెప్పినంతగా చెల్లిస్తున్నారు. కొనుగోలు చేసిన ప్రతీ వస్తువు ధర తెలుసుకొని డబ్బు చెల్లించి లెక్కలను సరి చూసుకుంటేనే అధిక చెల్లింపులను నియంత్రించవచ్చని వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

మాల్స్, పెద్ద వాణిజ్య సంస్థల్లో కంప్యూటర్ బిల్లింగ్ ఉంటుంది. కానీ మెజార్టీ ప్రజలు నిత్యం సందర్శించే కిరాణం, ఇతర దుకాణాలు, పండ్లు, పువ్వులు

మిగతా 6వ పేజీలో...

పోలీస్, న్యాయ శాఖల సమన్వయంతో..
మహిళలకు త్వరగా న్యాయం

● కలెక్టర్ ఇలాత్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ టౌన్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): పోలీస్, న్యాయ శాఖల సమన్వయంతో మహిళలకు త్వరగా న్యాయం జరుగుతుందని కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టర్ సఖి కేంద్రాన్ని సందర్శించి సఖి సెంటర్‌లో అందిస్తున్న సేవలు, అందులో విజేతలుగా ఉన్న మహిళలని గుర్తించి వారికి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారికి అందుతున్న సేవలలో జాప్యం జరిగితే ఊరుకోబోమన్నారు. సఖికేంద్రంలోని మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కేవీ కృష్ణవేణి, గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ డైరెక్టర్ సుమలత, సఖి సిబ్బంది సునీత వరుణ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం మరవలేనిది

● మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు
● వల్లాలలో అమర వీరుల స్తూప పరిశీలన



వల్లాలలో స్తూపాన్ని పరిశీలిస్తున్న హనుమంతరావు, తదితరులు

శాలిగౌరారం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నిజాం కాలంలో దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమర వీరుల త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో హనుమంతరావు నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపాన్ని శనివారం ఆయన పరిశీలించారు. 1948లో వల్లాల గ్రామంలో 10 మంది విద్యార్థులు జాతీయ జెండావిష్కరిం చిన సమయంలో రజాకార్లు వారిని కాల్చి చంపారు. చరిత్ర పుటల్లో తెలుసుకున్న హనుమంతరావు విద్యార్థులు అమరులైన ప్రాంతంలోనే స్తూపాన్ని ఏర్పాటు చే యాలని లక్ష్యంతో స్తూప నిర్మాణాన్ని సొంత ఖర్చులతో అమరవీరులకు స్మారకంగా ఏర్పాటు చేశారు. స్తూప నిర్మాణం పూర్తవ్వడంతో శనివారం స్థూపా నిర్మాణాన్ని పరిశీలించారు. అమరవీరుల త్యాగాన్ని నేటి యువతరం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని, నాడు విద్యార్థులు చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ యాది చేసుకుని వారికి నివాళులర్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈనెల 23వ తేదీ లోపు లోపే స్థూప ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. స్థూపావిష్కరణకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు రఘు వీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సభ్యులు చామల శ్రీనివాస్ పీసీసీ జనరల్ సెక్రెటరీలు రమేష్ బాబు, శ్రీకాంత్, శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, నకిరేకల్ మునిసిపల్ చైర్‌పర్సన్ రజితా శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య తదితరుల పాల్గొన్నారు.

విద్య, వైద్యం, దినసరి అవసరాలు తీర్చుకునేందుకు రైల్వేగేటు దాటి వెళ్లాల్సిందే. రైలుబండి కూతపెడితే గేటుపడుతుంది. దీంతో నిమిషాల కొద్ది ప్రయాణంలో అంతరాయం తప్పేది కాదు. అత్యవసర పరిస్థితుల్లో రైలుగేటు దాటేందుకు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. మిర్యాలగూడ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఆ ఐదు గ్రామాల ప్రజలు రైల్వేలైన్ ఏర్పాటైనప్పటి నుంచి అండర్‌పాసింగ్ కోసం పోరాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధుల కటాక్షంకోసం నిరీక్షించారు. కొన్నేళ్ల నిరీక్షణకు తెరపడింది.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ అర్బన్)

ఫలించిన నిరీక్షణ

● అండర్‌పాసింగ్‌తో తొలగిన రాకపోకల కష్టాలు ● ఐదు గ్రామాలకు మార్గం సుగమం



చిల్లాపురం వద్ద రైల్వేలైన్ దిగువన ఏర్పాటు చేసిన అండర్‌పాసింగ్ వే

మిర్యాలగూడ పట్టణానికి అత్యంత చేరువలో ఉన్న చిల్లాపురం రోడ్డు వద్ద రైల్వేలైన్ నిర్మించి గేటు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్-నడికుడి రైల్వే మార్గంలో గతంలో గంటల వ్యవధితో రైళ్ల రాకపోకలు సాగడంతో సమీప గ్రామాల ప్రజలకు రాకపోకల విషయంలో అంతగా ఇబ్బందులు తలెత్తలేదు. కొన్నేళ్లుగా ఈమార్గం గుండా అనే రైళ్లు ప్రయాణిస్తున్న నేపథ్యంలో రోజుకు సగటున 20 దఫాలు రైలు గేటు పడి మిర్యాలగూడ-అడవిదేవులపల్లి మార్గంలో చిల్లాపురం రైల్వే ట్రాక్ వద్ద ప్రజలు వేచి చూడాల్సి వచ్చేది. అయితే రైల్వేలైన్ సమీప గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, స్వీకరించిన డిమాండ్లను నివేదిక రూపంలో సెంట్రల్ రైల్వేబోర్డుకు అందజేశారు. దీంతో చిల్లాపురం గ్రామసమీపంలోని రైల్వేగేటు వద్ద అండర్‌పాసింగ్ ఏర్పాటుకు అనుమతులు లభించాయి. సెంట్రల్ రైల్వే బోర్డు నుంచి సుమారు రూ.3కోట్లు మంజూరుకావడంతో ఇటీవల అండర్‌పాసింగ్‌ను ఏర్పాటు చేయడంతో వాహనాల రాకపోకల్లో ఇక్కట్లు తొలగిపోయాయి.

ఐదు గ్రామాలకు మార్గం సుగమం

మండలంలోని ఐలాపురం, గోపసముద్రంతండా, పెద్దదేవులపల్లి, చిల్లాపురం, ఆజ్మీరాతండా వాసులు నిత్యం మిర్యాలగూడ పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రాంతంలోని పాడిరైతులు, చిరువ్యాపారులు ఆకుకూరలు, పాలను పట్టణానికి తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. తమ వస్తువిక్రయాలు సకాలంలో పూర్తిచేసుకునేందుకు రైళ్ల రాకపోకలను గుర్తించి రైల్వేగేటు పడకముందే బయటపడాలన్న ఆతృతతో ప్రయాణం చేయాల్సి వచ్చేది. కాసింత ఆలస్యమయితే నిమిషాల కొద్ది రైల్వే గేటువద్ద వేచి ఉండడమే గాక, ట్రాఫిక్ సమస్యను అధిగమించాల్సి వచ్చేది. అనారోగ్యంతో బాధపడుతున్న రోగిని సకాలంలో ఆస్పత్రికి చేర్చాలిన పరిస్థితి ఏర్పడిన సందర్భాల్లో నిమిషాల కొద్ది రైలుగేటు వద్ద వేచి ఉండాల్సి వచ్చేది. దీంతో రోగికి సకాలంలో వైద్యసేవలందక మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయి. మూగజీవాలు రైలు ప్రమాదాలకు గురై మృత్యువాత పడడంతో బాధిత పాడిరైతులకు నష్టం వాటిల్లింది. ఈ తరహా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవడం కొన్నేళ్లుగా ఆయా గ్రామాల ప్రజల అలవాటైపోయింది. తాజాగా రైల్వేశాఖ అండర్‌పాసింగ్‌లు ఏర్పాటు చేయడంతో గతంలో ఎదుర్కొన్న ఇబ్బందుల నుంచి ఊరట దక్కిందంటూ స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వరదనీరు నిలువకుండా చర్యలు

వర్షాలు కురిసిన సందర్భాల్లో అండర్‌పాసింగ్‌లో వరదనీరు నిలిచి ప్రయాణంలో అవాంతరాలు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మించిన రెండు అండర్ పాసింగ్‌లలోకి చేరే వరదనీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు వీలుగా ప్రత్యేక పైపులైన్లు ఏర్పాటు చేశారు. ఈ పైపుల నుంచి బయటకు వచ్చే నీరు సమీపంలోని ఇంకుడు గుంతల్లోకి చేరి భూమిలోకి ఇంకిపోయే విధంగా జాగ్రత్తపడ్డారు. ద్విచక్రవాహనాలతో పాటు రైతులు పంటసాగుకు ఉపయోగించే ట్రాక్టర్లు సైతం వెళ్లేందుకు వీలుగా నిర్మించిన విశాలమైన అండర్‌పాసింగ్‌లనుంచి రాకపోకలు సజావుగా సాగిపోవడంతోపాటు సమయానుకూలంగా ప్రయాణం సాగుతోందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కట్లు తొలగిపోయాయి



కళాశాలకు బయలుదేరి కొంత ఆలస్యమైనా రైల్వేగేటు పడితే పావుగంట వరకు నిలబడాల్సి వచ్చేది. అత్యవసర పరిస్థితుల్లోనూ ఈ ఇబ్బందులు తప్పేవికావు. మా ఊరికి దగ్గరలో ఉన్న రైల్వేస్టేషన్‌నుంచి రైలుప్రయాణం కోసం బయలు దేరిన సందర్భాల్లో ఆలసమై రైలు బండి ఎక్కకుండా వెళ్లిపోయిన సందర్భాలూ ఉన్నాయి. ఇన్నాళ్లకు మా ఇబ్బందులను గుర్తించి అండర్‌పాస్‌లు ఏర్పాటు చేశారు.

డి.నవీన్, ఆజ్మీరాతండా

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

● భక్తిశ్రద్ధలతో స్వామి వారి కల్యాణం ● ఉత్సాహంగా ఉట్లు కొట్టిన యువకులు



నల్లగొండలోని గాంధీనగర్‌లో ఉట్లుకొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లింగయ్య యాదవ్

నల్లగొండ కల్చరల్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలోని పలు దేవాలయాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, పూజలు చేశారు. ఆర్టీసీ కాలనీలోని శ్రీకృష్ణ దేవాలయంలో రుక్మిణి సమేత శ్రీ కృష్ణుడికి అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లను అలంకరించి ప్రత్యేక వేదికపైన ఆశీనులను చేసి కల్యాణ తంతు నిర్వహించారు. షేర్ బంగ్లాలోని సంతోషిమాత ఆలయ ఆవరణంలో కృష్ణుడిని భక్తిశ్రద్ధలతో పూజించి, అనంతరం ఉట్ల పండుగను నిర్వహించారు. యువకులు ఉట్లు కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్ల పండుగలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా గాంధీనగర్‌లోని యాదవ సంఘం భవన్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కాంగ్రెస్‌నేత అల్లి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు చేశారు. శ్రీకృష్ణుని చిత్రపటానికి సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. తులసీనగర్‌లోని భక్తాంజనేయస్వామి ఆలయ ఆవరణలో కూడా ఉట్లు కొట్టే కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది. కార్యక్రమంలో కారంపూడి మోహన్ శర్మ, ఈవో కుశలయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కూలి రేట్లు పెంచాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ



మహిళా కూలీల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సరోజ

దేవరకొండ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మహిళా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం (మహిళా కూలీల) జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, జిల్లా ఉపాధ్యక్షుడు కంభాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ యాంత్రీకరణ పెరగడంతో ఉపాధిలేక భవన నిర్మాణ పనులకోసం కార్మికులు వలస వస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి పేర్లు నమోదు చేసుకొని పని కల్పించాలని డిమాండ్‌చేశారు. నిర్మాణ కార్మికుల అడ్డా ప్రదేశాల్లో మహిళలకు షెడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు కూలీ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాములు, రెడ్డిమల్ల లక్ష్మమ్మ, తంగిరాల సైదమ్మ, ముచ్చర్ల సునీత, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

నల్లగొండ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి శనివారం ప్రకటించారు. మొత్తం 20మందితో కమిటీని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గమంతా జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అందించేందుకు కృషి చేయడమే కాకుండా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడాలన్నారు. పార్టీ అభివృద్ధికికి కష్టపడి పనిచేసి రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అధికారం చేపట్టే దిశగా పనిచేయాలన్నారు. నూతన కార్యవర్గంలో ఆరుగురు జిల్లా ఉపాధ్యక్షులను, ముగ్గురు ప్రధాన కార్యదర్శులను, ఆరుగురు కార్యదర్శులను, ఒక కోశాధికారితోపాటు కోకోశాధికారిని కూడా ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా మైల నర్సింహ, సెగ చంద్రశేఖర్‌రెడ్డి, బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, సజ్జల నాగిరెడ్డి, వనం నరేందర్‌రెడ్డి, పకీర్ మోహన్ రెడ్డిలను నియమించారు. జిల్లా ప్రధానకార్యదర్శిగా పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, మనసాల వెంకన్న, జిల్లా కార్యదర్శులుగా ఇస్లావత్ బాలాజీ నాయక్, ఎరమనగోని దీపిక, ఏరుకొండ నర్సింహ, తాటిపాముల శివకృష్ణ, ఇరిగిశెట్టి అనిత, పబ్బు వెంకటేశ్వర్లను కార్యదర్శులుగా ప్రకటించారు. కోశాధికారిగా కాసాల జనార్థన్‌రెడ్డి, కోకోశాధికారిగా తుమ్మలపెల్లి హనుమంతరెడ్డి, కార్యాలయ కార్యదర్శిగా గోశెట్టి భద్రమ్మ, కార్యాలయ కో కార్యదర్శిగా మంగలపెల్లి కృష్ణమూర్తి, ఐటీ ఇన్‌చార్జిగా కంచుకొమ్ముల వేణును నియమించారు.

నేటి సభకు తరలిరావాలి

చింతపల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి):దేవరకొండలోని మార్కెట్ యార్డులో ఆది వారం నిర్వహించనున్న బహిరంగ సభకు పింఛన్ లబ్ధిదారులు అధిక సంఖ్యలో తరలిరావాలని దివ్యాంగులకు హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు జెల్లా నరసింహగౌడ్ శనివారం కోరారు. దివ్యాంగులు వృద్ధులు, వితంతువులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

దామరచర్ల, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిధులు కేటాయించాలని ఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్ అన్నారు. మండలంలోని ఇర్కిగూడెం గ్రామంలో శనివారం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఒక రోజు రిలే దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కోలా కృష్ణ, అంజయ్య, శ్రీనయ్య, నర్సమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వానొస్తే వణుకే

- మిర్యాలగూడ పట్టణంలో వానలకు జలమయమవుతున్న కాలనీలు
- ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు
- ఆక్రమణలే కారణం

(ఆంధ్రజ్యోతి -మిర్యాలగూడ టౌన్)

సాధారణంగా చినుకు పడితే సంతోషం, వర్షం కురిస్తే ఆనందం వ్యక్తం చేస్తుంటారు ప్రజలు. అయితే మిర్యాలగూడ పట్టణంలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. వానొచ్చెనంటే మునక తప్పదంటూ లోతట్టు కాలనీ ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. భవిష్యత్ అవసరాలను విస్మరించి అంచనాలు వేయడంతో ఎక్కడబడితే అక్కడ వర్షపు నీరు నిలుస్తోంది. ఇక కల్వర్టులు, రహదారుల నిర్మాణంలో నాణ్యతా, ప్రమాణాలు పాటించకపోవడం మరో కారణం. పట్టణంలోని శివారు ప్రాంతాలతో పాటు పలు కాలనీల్లో సాగు, వరద నీరు ప్రవహించే కాల్వలు, నాలాలు పెద్దఎత్తున ఆక్రమణలకు గురికావడం ప్రజలకు శాపంగా మారింది. నిన్నా, మొన్నా భారీ వర్షాలు కురవడం అటుంచితే.. చిన్నపాటి వర్షాలకే వీధులు నదులుగా, కాలనీలు జలమయంగా మారిన సందర్భాలున్నాయి.



మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డలో నీట మునిగిన ఇళ్లు

● **జలమయమైన కాలనీలు..**

ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షంతో పట్టణం వణికింది. లోతట్టు ప్రాంతాలైన రంగారెడ్డి కాలనీ, షాబూనగర్, సుందర్‌నగర్, తాళ్లగడ్డ, ఇందిరమ్మ కాలనీలు జలమయమవ్వగా, నాలాలు, ప్రధాన డ్రైనేజీ కాల్వ లు ఆక్రమణలకు గురికావడంతో బంగారుగడ్డ, సీతారాంపురం, విద్యానగర్, హనుమాన్‌పేట, ఈదులగూడ ప్రాం తాల్లో ఇళ్లు, వీధుల్లోకి భారీగా నీరు చేరింది. ఆర్టీసీ బస్టాండ్, షాబూనగర్, తాళ్లగడ్డ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాలు వర్షపు నీటితో నిండాయి. ఇక విద్యుత్ కార్యాలయం, సబ్‌స్టేషన్లలో వరదనీరు చేరడంతో వినియోగదారు లు ఇబ్బంది పడ్డారు. రాజీవ్ చౌక్‌లో భారీగా వరదనీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. చిన్న చెరువు ఒడ్డునున్న హిందూ శ్మశాన వాటికలోకి వరదనీరు చేరింది.



విద్యానగర్‌లో నదిని తలపిస్తున్న రోడ్డు

ఆక్రమణలతోనే..

ఆక్రమణలతో అవస్థలు తప్పడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు.పట్టణంలోని ప్రధాన నాలాతో పాటు హనుమాన్‌పేట,ఈదులగూడ, బైపాస్, విద్యానగర్, మేదరి కాలనీల్లో ప్రధాన కాల్వలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో వర్షపు నీరు లయ తప్పుతోంది. ఎవరికి వారుగా నిబంధనలు ఉల్లంఘించి పిల్ల కాల్వలు, డ్రైన్లను ఆక్రమించిన నిర్మాణాలు చేపట్టడంతో వర్షం కురిసిన ప్రతీసారి ఇదే పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయా కాలనీల ప్రజలు గొగ్గోలు పెడతున్నారు.

డ్రైనేజీ ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటాం



భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించాం. డ్రైనేజీలు, నాలాలు ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. యూ జీడీ పనులు పూర్తయితే స్లమ్ వాటర్ ఇబ్బంది ఉండదు. ఇళ్లు, వ్యాపార సంస్థల నుంచి వెలువడే వ్యర్థాలను మురుగు కాల్వలలో వేయడంతో అవి వర్షపు నీరు పారకుండా అడ్డుపడటంతో కాలనీలలోకి నీరు చేరుతోంది. పట్టణ ప్రజలు గమనించి, సహకరించాలి.

- గుణవేణి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నాగిరెడ్డి



మిర్యాలగూడ టౌన్ : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా సజ్జల నాగిరెడ్డి నియమితులయ్యారు. విద్యార్థి దశ నుంచి పార్టీ అనుబంధ విభాగాల్లో సేవలందించిన నాగిరెడ్డిని జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా పనిచేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నా రు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాగా నాగిరెడ్డి నియామకం పట్ల బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా కార్యదర్శిగా అనిత



చింతపల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా కార్యదర్శిగా మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి అనితను నియమించారు. ఈ మేరకు శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నియామకం పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో బీజేపీ మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎ న్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు వేగంగా నిర్మించుకోవాలి



మర్రిచెట్టుతండాలో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ, శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీవో డానియేల్

దేవరకొండ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు వేగవంతంగా నిర్మించుకోవాలని దేవరకొండ ఎంపీడీవో డానియేల్ అన్నారు. మండలంలోని మర్రిచెట్టుతండాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ, శం కుస్థాపన చేసి మాట్లాడారు. ఇంటి నిర్మాణాలు వేగవంతంగా జరుపుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణ పురోగతిని తెలుసుకొని బిల్లులు మంజూరు చేస్తారని అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, మాజీ సర్పంచ్ శీను నాయక్, కిషన్ బావోజీ, కార్యదర్శి కీర్తి, చిన్ననాయక్ పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు



ఎంఈవో బాలాజీ నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు

మిర్యాలగూడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేస్తేనే గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీశంకర్‌నాయక్ అన్నారు. శనివారం గిరిజన ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దరావత్ మోతీలాల్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను బోధించడంలో ప్రత్యేక శ్రద్ధవహించాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని అన్నారు. టీజీయూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఐక్యతో పనిచేయాలని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీజీయూఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు, వస్రాం నాయక్ దామరచర్ల, మిర్యాలగూడ, నిడమనూ మండలం త్రిపురారం విద్యాధికారులు బాలాజీ నాయక్, బాలునాయక్, వెంకన్న నాయక్, రవినాయక్, హెచ్‌ఎం మంగ్యానాయక్, గౌతమ్‌నాయక్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ఆకుమర్తి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలం అనంత రం రియల్ ఎస్టేట్ వ్యాపారం కుప్పకూలడంతో మీడియేటర్స్ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఒకటి, రెండు లావాదేవీలలో అంతంత మాత్రంగానే ఆదాయం సమకూరుతుందన్నారు. మార్కెట్‌కు మంచిరోజులు రావాలని సంఘ సభ్యుల తరపున భగవంతుని వేడుకుంటున్నట్లు తెలిపారు. కాగా నూతన అధ్యక్షుడిని సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలుముల లక్ష్మీనర్సింహ, కాసుల సత్యం, మీసాల గోవిందరెడ్డి, దైద పద్మారెడ్డి, ఎండీ. సాజిద్, శంభయ్యచారి, చేతక్ బాబా, అన్వర్‌పాష, కైర సైదులు, అశోక్‌రెడ్డి, తలకొప్పుల సైదులు, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం



త్రిపురాంలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

త్రిపురారం ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ రేషన్‌కార్డులు అందజేస్తామని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు రేషన్‌కార్డులను శనివారం ఆయన ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్డుల ద్వారా పేదలకు ప్రతి నెల రేషన్ అందుతుందని, అలాగే ఇందిరమ్మ ఇళ్లు పింఛన్లు వంటి సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో విజయకుమారి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సలహదారుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, హాలియా, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్లు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, అంకతి సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, భాస్కర్‌నాయక్, పద్మ, అనుముల వెంకట్‌రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, కసిరెడ్డి నరేష్, వేణు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన

నిడమనూరు : మండలంలోని గుంటిపల్లి శివారు జంగాలవారిగూడెంలో రూ.12 లక్షల ఈజీఎస్, ఐసీడీఎస్ నిధులతో నిర్మించనున్న అంగన్‌వాడీ భవనానికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రజల సంక్షేమమే ల క్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. గుంటిపల్లి గ్రామానికి మొదటి విడతగా 34 ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీడీపీవో ఉదయశ్రీ, స్పెషల్ ఆఫీసర్ బోనగిరి రమేష్, నాయకులు అంకతి సత్యం, నందికొండ మట్టారెడ్డి, వల్లభ్‌రెడ్డి, కృష్ణవివేక్‌రెడ్డి, కొండా శ్రీనివాస్‌రెడ్డి, శివమారయ్య, నర్సింగు విజయ్, మేరెడ్డి వెంకట్‌రెడ్డి, రూపని కృష్ణయ్య, జానిపాషా, శిరిశాల మల్లేష్, గిరి, సైదాచారి, అయితగోని మధుగౌడ్, మోసాల శ్రీను, చర్క శ్రీను పాల్గొన్నారు.

నిడమనూరులో ఎమ్మెల్యే పర్యటన నేడు

నిడమనూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆదివారం పర్యటించి పలు పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. వేంపాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించి, మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేయనున్నారు. అనంతరం మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం కోరారు.

● హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్ శనివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రాజా రమేష్‌యాదవ్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి శ్రీకృష్ణుని విగ్రహాన్ని అందజేసి శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు..

ఘనంగా భక్తాంజనేయస్వామి జాతర



స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): మండలంలోని బాల్నెపల్లి, చిట్యాల గ్రామాల్లో భక్తాంజనేయస్వామి జాతరను శనివారం భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

హాలియా,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): మండలంలోని పంగవానికుంట తండా పంచాయతీ పరిధిలోని అల్వాల అడ్డరోడ్డులో నివాసం ఉంటున్న షక్ మిన్నాల్లాకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ దశరథ, శ్రీనివాసరెడ్డి, ఒర్సు కొండలు, చామల జయంత్‌రెడ్డి, మెగావత్ రవి, సీతయ్య, షేక్ ముస్తాఫా, కొడుమూరు వెంకట్‌రెడ్డి, షేక్ అబ్దుల్ కరీం, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశాలకు సిద్ధం

(5వ పేజీ తరువాయి)

ఇంటి నిర్మాణానికి ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం విడతల వారీగా రూ.5లక్షలు చెల్లిస్తోంది. జిల్లాలో సైతం ఇప్పటివరకు 3,500ఇళ్లకు సంబంధించి బిల్లులు చెల్లించారు.

ఇందిరమ్మ ఇళ్ల వేగవంతానికి కార్యాచరణ

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు అధికార యంత్రాంగం కార్యాచరణ అమలు చేస్తోంది. ప్రధానంగా ఇళ్లు మంజూరయినా నిర్మాణాలు మొదలుపెట్టని వారిని గుర్తించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. పూర్తి నిరుపేదలు, ఇళ్లులేనివారికి మాత్రమే మొదటిదశలో మంజూరు చేయడంతో వారికి ఆర్థిక వనరులు సైతం అందుబాటులోలేని పరిస్థితితో నిర్మాణాలు జాప్యమవుతున్నాయి. మరికొందరు లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు లేకపోవడంతో ఇల్లు మంజూరైనా నిర్మాణం చేపట్టలేని దుస్థితి నెలకొంది. ఇలాంటి వారికి ఇళ్ల స్థలాలను సైతం త్వరితగతిన అందించేందుకు ఎమ్మెల్యేలు, అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. ఇసుక, ఇనుము, సిమెంట్ సరఫరాపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

అన్ని దశల్లోనూ జాప్యమే!

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో అడుగడుగునా జాప్యం నెలకొంది. మొత్తం 17,995 ఇళ్లు మంజూరవగా, అందులో ఇప్పటివరకు 12,474 ఇళ్లు గ్రౌండింగ్ చేయగా, బార్‌కోడ్ ఇచ్చారు. వీటిలో 4,796 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయి వరకు రాగా, 241 ఇళ్ల గోడలు పూర్తయ్యాయి. వీటిల్లో 72 ఇళ్లు మాత్రమే శ్లాబులు పూర్తవగా, అత్యంత స్వల్పంగా ఐదారు ఇళ్లు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తయి రంగులు వేసుకొని గృహప్రవేశాలకు సిద్ధమయ్యాయి. కేతేపల్లి మండలం ఇప్పలపల్లిలో ఒక ఇల్లు, వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెంలో మూడు ఇళ్లు పూర్తిగా నిర్మాణం పూర్తవగా, తేలకంటిగూడెంలోనూ మరో ఐదిళ్లు దాదాపు నిర్మాణం పూర్తయాయ్యయని చెబుతున్నారు. ఈనెల 21వ తేదీని లాంఛనంగా జిల్లాలో కనీసం ఐదిళ్లనైనా ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.



తేలకంటిగూడెంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి (ఫైల్)

నిర్మాణాలు వేగంగా పూర్తిచేసేలా చర్యలు

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. వర్షాలతో మేస్త్రీలు అందుబాటులో లేకపోవడం, ఇసుక లభ్యత లేకపోవడం వంటి ఇబ్బందులున్నప్పటికీ పనులు ఆగకుండా ప్రయత్నాలు చేస్తున్నాం. బిల్లులు కూడా చెల్లిస్తున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన కాలవ్యవధిలో ఇళ్లను పూర్తిచేయిస్తాం. ఈనెల 21న ఐదారు ఇళ్లల్లో గృహప్రవేశాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

-రాజ్‌కుమార్, గృహనిర్మాణసంస్థ పీడీ

సొంతింటి కల నేరవేరుతున్నందుకు సంతోషంగా ఉంది



మాకు సొంతిల్లు లేక గుడారాల్లో ఉండి ఎన్నో అవస్థలు పడ్డాం. మా బాధ తీర్చేందుకు మంత్రి వెంకట్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. పనులు దాదాపు పూర్తికావచ్చాయి. బిల్లులు కూడా వస్తున్నాయి. ఈనెలలో మా ఇంటి పని పూర్తవుతుంది. మా సొంతింటి కల నెరవేరుతుండడంతో ఆనందంగా ఉంది.

-సత్యవతి, తేలకంటిగూడెం, కనగల్లు మండలం

సంతోషంగా ఉంది



మా గ్రామాన్ని ఇందిరమ్మ ఇళ్ల పైలట్ ప్రాజెక్టులో తీసుకున్నారు. అందులో నాకు ఇల్లు మంజూరైంది. ఇంటి నిర్మాణ పనులు ఇటీవలే పూర్తయ్యాయి. ఇల్లులేక ఇబ్బంది పడుతున్న మాకు ఇందిరమ్మ ఇల్లు రావడం, నిర్మాణం పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు నాలుగు విడతల్లో రూ.4లక్షలు బిల్లులు వచ్చాయి. చివరి బిల్లు రూ.లక్ష కూడా ప్రభుత్వానికి పంపించామంటున్నారు. ప్రభుత్వం మా సొంతింటి కల నెరవేర్చింది.

బొబ్బిలి భద్రమ్మ, ఇప్పలగూడెం

పండుగలు సంప్రదాయానికి ప్రతీకలు

● పలు మండలాల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మిర్యాలగూడ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): పండుగలు సంప్రదాయానికి ప్రతీకలని యాదవ సంఘం డివిజన్ నాయకుడు గుడిపాటి కోటయ్య, కట్టిబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. స్థానిక యాదవ్ సంఘభవన్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. పండుగ విశిష్టతను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని అన్నారు. . కార్యక్రమంలో యాదవ యువజన సంఘం ప్రధా న కార్యదర్శి గంగుల బిక్షం, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, సర్నాల వెంకయ్య యాదవ్, పోదిల వెంకన్న, చిమట మదార్ పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : పీఏపల్లి, గుడిపల్లి మండలాలలోని గ్రామాల్లో కృష్ణాష్టమి శనివారం నిర్వహించారు. అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద గల విద్యానికేతన్ పాఠశాలలో చిన్నారులు, కృష్ణుడు, గోపికల వేషధారణలతో పలువురిని అలరించారు. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీరమళ్ల సతీష్‌కుమార్ ప్రధానోపాధ్యాయుడు శ్రీకుమార్, ఉపాధ్యాయులు జానకి, అనూష, స్వాతి, శ్రావణి, రజిని, శారధ, ప్రియంక, అరుణ,ఆశ పాల్గొన్నారు.

● దేవరకొండ : దేవరకొండ భ్రమరాంబ మల్లికార్జునస్వామి, 2వ వార్డు మైసమ్మతల్లి, మార్కండేయస్వామి దేవాలయాల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. గీతా పారాయణం, శ్రీకృష్ణ భజనలు, ఉయ్యాల వేడుకలు, మంగళహారతి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు, ఆలయకమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.



పీఏపల్లి :అంగడిపేట గ్రామంలో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

● చింతపల్లి : మండలంలోని వెంకటేశ్వర నగర్(మాల్), చింతపల్లి, ఎం.మల్లేపల్లిలో భక్తులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాయోగిని కృష్ణవేణి మాతాజీ ఆధ్వర్యంలో ఆశ్రమంలో గణపతి పూజ, పుణ్యావాచనం, భక్తులచే గీతా పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. గొడకొండ్లలోని వేణుగోపాల ఆలయంలో భక్తులు పూజలు చేశారు.



మిర్యాలగూడ : చిన్న కృష్ణుడికి ఊయల సేవ నిర్వహిస్తున్న భక్తులు

సినిమా గైడ్ : మిర్యాలగూడ: శ్రీనివాస : జూనియర్/ వెంకటేశ్వర: హరిహర వీరమల్లు / రాఘవ: హరిహర వీరమల్లు / విగ్రోస్: హరిహర వీరమల్లు (3 స్క్రీన్లలో) దేవరకొండ : మనోజ్ : మైవేవీ మైత్రి వెంకటేశ్వర : హరిహర వీరమల్లు